# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 314, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) ఆదివారం - 26 - జనవరి - 2025


## డెన్మార్క్ ప్రధానికి ట్రంప్ బెదిరింపులు..!

గ్రీన్‌లాండ్ కోసం ఆ దేశ ప్రధాని మెటె ఫ్రెడెరిక్సన్ కు ట్రంప్ బెదిరింపులు

తాజాగా ఈ ఇద్దరు దేశాధినేతల మధ్య 45 నిమిషాల పాటు ఫోన్ కాల్ సంభాషణ




గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకునే విషయంలో తాము సీరియస్‌గా ఉన్నామన్న ట్రంప్

నేషనల్ డెస్క్: డెన్మార్క్ అధీనంలోని గ్రీన్‌లాండ్ కోసం ఆ దేశ ప్రధాని మెటె ఫ్రెడెరిక్సన్ ను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు

## చీనాబ్ రైలు వంతెనపై పరుగులు పెట్టిన వందేభారత్..



న్యూఢిల్లీ: ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే వంతెన అయిన చీనాబ్ బ్రిడ్జ్ పై వందేభారత్ రైలు పరుగులు పెట్టింది. ఈ వంతెనపై శనివారం వందేభారత్ రైలు ఫస్ట్ ట్రయల్ రన్ నిర్వహించారు. ట్రయల్ రన్‌లో భాగంగా శ్రీ మాతా వైష్ణో దేవి కత్రా స్టేషన్ నుంచి శ్రీనగర్ స్టేషన్ వరకూ వందే భారత్ రైలు పరుగులు పెట్టింది. కాగా, ఇప్పటికే సెమీ మిగతా 2లో..

## 2024 బెస్ట్ టీ20 టీమ్‌ని ప్రకటించిన ఐసీసీ.. కెప్టెన్‌గా రోహిత్ శర్మ..!

ఢిల్లీ: అంతర్జాతీయ క్రికెట్ నియంత్రణ మండలి 2024 సంవత్సరానికి టీ20 బెస్ట్ టీమ్‌ను శనివారం ప్రకటించింది. అత్యుత్తమ జట్టులో నలుగురు భారతీయ ఆటగాళ్లకు చోటు దక్కింది. గతేడాది టీ20 ప్రపంచకప్ గెలిచిన ప్లేయర్స్‌లో నుంచి ఇద్దరు ఈ జాబితాలో ఉన్నారు. జట్టు కెప్టెన్‌గా రోహిత్ శర్మను ఎంపిక చేసింది. టీ20 ప్రపంచకప్-2024 తర్వాత టీ20 ఇంటర్నేషనల్ నుంచి రోహిత్, విరాట్ రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక వుమెన్స్ జట్టులో ముగ్గురు భారత




## దావోస్ పర్యటనకు ఆద్యుడిని నేనే.. 1997 నుంచి వెళుతున్నా: చంద్రబాబు

- ఇటీవలి దావోస్ పర్యటన వివరాలను మీడియాతో పంచుకున్న ఏపీ సీఎం
- సీఎంగా ఉన్న ప్రతి టర్మ్ లో దావోస్ పర్యటనకు వెళ్లానని చెప్పిన చంద్రబాబు
- రాష్ట్రానికి పరిశ్రమలను తీసుకొచ్చేందుకు ఈ పర్యటన ఎంతగానో ఉపయోగమని వివరణ
- ఒకప్పుడు ఐటీని గొప్పగా చెప్పుకునేవారు.. ఇప్పుడు ఏఐ గురించి మాట్లాడుతున్నారని వ్యాఖ్య




అమరావతి,: విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రస్తుతం రాష్ట్రాల ముఖ్యమంత్రులు దావోస్ లో పర్యటిస్తున్నారు.. కానీ దీనికి ఆద్యుడిని తానేనని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. దేశం మొత్తంమీద దావోస్ లో పర్యటించాలనే ఆలోచన తనకే వచ్చిందని, భారత్ నుంచి దావోస్ లో పర్యటించిన తొలి సీఎం తానేనని చంద్రబాబు పేర్కొన్నారు. ఈమేరకు శనివారం మధ్యాహ్నం ఆయన మీడియాతో మాట్లాడారు. తన దావోస్ పర్యటనవివరాలనుమీడియాతో పంచుకున్నారు. 1997లోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్

## ఏపీ హైకోర్టులో ఇద్దరు అదనపు న్యాయమూర్తుల ప్రమాణ స్వీకారం




- ఇద్దరు అదనపు జడ్జిలతో ప్రమాణం చేయించిన సీజే జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్
- హైకోర్టులో 30కి చేరిన న్యాయమూర్తుల సంఖ్య
- అదనపు న్యాయమూర్తుల నియామకానికి 22న ఆమోదముద్ర వేసిన రాష్ట్రపతి

## ప్రపంచానికి అన్ని సేవలు ఇవ్వగలిగే స్థాయికి ఏపీ




అమరావతి : రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ ప్రపంచానికి అన్ని సేవలు ఇవ్వగలిగే స్థాయికి చేరుకుంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఐదేండ్లుగా రాష్ట్రంలో విధ్వంసమైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నామని వెల్లడించారు. గూగుల్‌కంపెనీ రాక రాష్ట్రానికి ఒక గేమ్ ఛేంజర్‌గా మారబోతుందని వివరించారు. నాలుగురోజుల పాటు దావోస్‌లో జరిగిన పెట్టుబడుల సదస్సులో పాల్గొని రాష్ట్రానికి తిరిగి వచ్చిన సందర్భంగా మిగతా 2లో..

## అలాంటి పోలీసు అధికారులను శాశ్వతంగా తొలగించాలి




- తెలంగాణ లంచాలకు అడ్డాగా మారిందన్న రాజాసింగ్
- ఈ ఏడాది ఎంతో మంది పోలీసు అధికారులు లంచాలు తీసుకుంటూ పట్టుబడ్డారన్న రాజాసింగ్
- పోలీసులే లంచాలు తీసుకుంటే ప్రజలకు న్యాయం ఎక్కడ దొరుకుతుందని ప్రశ్న

హైదరాబాద్, : కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణ లంచాలకు అడ్డాగా మారిందని

# రేషన్ కార్డులు, కొత్త పథకాలపై సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

- అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తామన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- నాలుగు పథకాలను ఆదివారం లాంఛనంగా ప్రారంభించబోతున్నట్టు సీఎం
- మార్చి 31లోపు నాలుగు పథకాలు వంద శాతం అమలు జరిగేలా చూడాలి




హైదరాబాద్: తెలంగాణలో అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తామన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. రేషన్‌కార్డులపై ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. అలాగే, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు.. ఇలా నాలుగు పథకాలను ఆదివారం లాంఛనంగా ప్రారంభించబోతున్నట్టు సీఎం తెలిపారు.

## భారత్‌కు ఇండోనేషియా అధ్యక్షుడు.. ఇరు దేశాల మధ్య కీలక ఒప్పందాలు



ఢిల్లీ: ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో శనివారం భారత్‌కు చేరుకున్నారు. ఆయనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రధాని మోదీ, ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో సమావేశం అయ్యారు. రాజకీయ భద్రత, రక్షణ, వాణిజ్య సహకారం, ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై చర్చించారు. గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో నాలుగో వ్యక్తి. భారత్, ఇండోనేషియా మధ్య కీలక ఒప్పందాలు జరిగాయి. సముద్ర భద్రత, సైబర్ భద్రత, ఉగ్రవాద నిరోధం, తీవ్రవాద నిర్మూలన రంగాలలో సహకారాన్ని ఇచ్చిపుచ్చుకోవాలని ఇరు దేశాలు ఒప్పందాలు చేసుకున్నాయి. ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయించాయి. సమావేశం అనంతరం ఇరుదేశాల నేతలు మీడియాతో మాట్లాడారు. భారత్‌కు ఇండోనేషియా కీలక భాగస్వామి అన్న మోదీ.. 10 సభ్య దేశాలు కలిగిన ఆసియాన్‌తో పాటు ఇండో పసిఫిక్ కూటమిలో ఇండోనేషియాకు భారత్ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. మిగతా 2లో..

## రాజీనామాకు కారణం వ్యక్తిగతమే.. విజయసాయి రెడ్డి స్పష్టీకరణ




- జగన్ తో అన్నీ మాట్లాడాకే రాజీనామా చేశానన్న మాజీ ఎంపీ
- తన రాజీనామాను రాజ్యసభ చైర్మన్ ఆమోదించారని వెల్లడి
- రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉంటానని వివరణ

అమరావతి,: పదవుల కోసమో, కేసుల మాఫీ కోసమో తాను ఎంపీ పదవికి రాజీనామా చేయలేదని మాజీ ఎంపీ, వైసీపీ నేత విజయసాయి రెడ్డి

## ఢిల్లీ బీజేపీ తుది మేనిఫెస్టోలో కీలక హామీలివే..




ఢిల్లీకి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఆప్ ప్రభుత్వం విఫలం
రూ. 10 లక్షల ఆరోగ్య బీమా, రూ.5 లక్షల ప్రమాద బీమా అందిస్తాం' అని అమిత్‌షా హామీ

న్యూఢిల్లీ: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల మూడో విడత మేనిఫెస్టోను బీజేపీ ప్రకటించింది. శనివారం(జనవరి25) కేంద్రమంత్రి అమిత్ షా మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ సందర్భంగా షా మాట్లాడుతూ 'బీజేపీ మేనిఫెస్టోలో బూటకపు

## తెలంగాణా మాజీ సీఎం కేసీఆర్ ఇంట తీవ్ర విషాదం..

### బీఆర్ఎస్ కీలక భేటీ వాయిదా!

హైదరాబాద్: తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఇంట తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కెసిఆర్ సోదరి చీటీ సకలమ్మ నిన్న రాత్రి కన్నుమూశారు. 82సంవత్సరాల వయసున్న సకలమ్మ కొంతకాలంగా అనారోగ్యంతో, వయసు మీద పడడంతో బాధపడుతున్నారు. హైదరాబాదు లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో వయోభారంతో వచ్చిన అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతూ నిన్న రాత్రి తుది శ్వాస విడిచారు. దీంతో కేసీఆర్ కుటుంబంలో విషాదం చోటు చేసుకున్నట్టైంది. కేసీఆర్ సోదరి మృతి సకలమ్మ మరణ వార్త విని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రి హరీష్ రావు హుటాహుటిన ఆసుపత్రికి వెళ్లారు. ఇక కేసీఆర్ ఐదవ సోదరి సకలమ్మ అంత్యక్రియలు నేడు నిర్వహించనున్నారు. తన సోదరి సకలమ్మ మరణం పట్ల కేసీఆర్ తో పాటు బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. సకలమ్మ మృతితో కీలక భేటీ వాయిదా వేసిన కేటీఆర్ ఇక సకలమ్మ మరణంతో బి ఆర్ ఎస్ పార్టీ నిర్వహించిన కీలక సమావేశాన్ని నేడు వాయిదా వేసినట్టు తెలుస్తోంది. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేడు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, ఇతర ముఖ్య నాయకులతో భేటీ కావలసి ఉండగా సకలమ్మ మృతితో ఈ సమావేశాన్ని వాయిదా వేశారు. కేసీఆర్ కుటుంబ బంధాలకు ప్రాధాన్యత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు మొత్తం పదిమంది తోడబుట్టిన వారు ఉన్నారు. వీరిలో 8 మంది అక్కలు, ఒక అన్న, ఒక చెల్లి ఉన్నారు. 2018 వ సంవత్సరంలో కెసిఆర్ రెండవ



సోదరి విమలాబాయి, మరో సోదరి లీలమ్మ మృతి చెందారు.కెసిఆర్‌కుటుంబబంధాలకు అనుబంధాలకు చాలా ప్రాధాన్యతను ఇస్తారు. ప్రతి సంవత్సరం అక్కాచెల్లెళ్లతోటి కెసిఆర్ రాఖీ కట్టించుకుంటారు. కేసీఆర్ సోదరి మృతి పట్ల బీఆర్ఎస్ శ్రేణుల సంతాపం కేసీఆర్ వారిపట్ల ఎంతో మిగతా 2లో..

# డెన్మార్క్ ప్రధానికి ట్రంప్ బెదిరింపులు..!

నేషనల్ డెస్క్: డెన్మార్క్ అధీనంలోని గ్రీన్‌లాండ్ కోసం ఆ దేశ ప్రధాని మెటె ఫ్రెడెరిక్సన్ ను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు పాల్పడినట్లు తెలుస్తోంది. తాజాగా ఈ ఇద్దరు దేశాధినేతల మధ్య 45 నిమిషాల పాటు ఫోన్ కాల్ సంభాషణ జరిగింది. ఈ సందర్భంగా గ్రీన్‌లాండ్ విషయమై ఆయన తన అభిప్రాయాన్ని గట్టిగానే వినిపించినట్లు అంతర్జాతీయ మీడియా కథనం పేర్కొంది. ఇప్పటికే ట్రంప్ పలుమార్లు గ్రీన్‌లాండ్‌ను కొనుగోలు చేస్తానని ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఇదే విషయమై ఈ ఇద్దరి మధ్య చర్చ జరిగింది. గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకునే విషయంలో తాము సీరియస్‌గా ఉన్నట్లు ట్రంప్ చెప్పగా.. దానిని ఫ్రెడెరిక్సన్ తోసిపుచ్చారు. తమకు దానిని విక్రయించడంపై ఎలాంటి ఆసక్తి లేదని తేల్చిచెప్పారు. ఇక తన ప్రతిపాదనను తిరస్కరించడంతో డెన్మార్క్ ప్రధానితో ట్రంప్ దూకుడుగా మాట్లాడారని, ఒక దశలో బెదిరింపులకు కూడా పాల్పడినట్లు అధికారులు తెలిపారు. డెన్మార్క్‌ను సుంకాలతో శిక్షిస్తామని ఈ ఫోన్‌కాల్‌లో ట్రంప్ హెచ్చరించినట్లు కథనం తెలిపింది. కాగా, డెన్మార్క్‌లో భాగంగా గ్రీన్‌లాండ్ స్వయంప్రతిపత్తి కలిగిన దీవిగా కొనసాగుతోంది. అయితే, గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకోవాలని తన మనసులోని మాటను ట్రంప్ చెప్పడం ఇదే తొలిసారి కాదు. 2016లో అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనూ ఆయన ఈ ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. గ్రీన్‌లాండ్‌లో రాగి, లిథియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. బ్యాటరీలు, ఎలక్ట్రిక్ వాహనాల్లో వీటి వినియోగం ఎక్కువగా ఉండడంతో అగ్రరాజ్యం వాటిపై దృష్టిపెట్టింది. ఈ నేపథ్యంలోనే గతంలో కూడా అప్పటి అధ్యక్షుడు హ్యారీ ట్రూమాన్ ఈ ద్వీపం కొనుగోలును ప్రతిపాదించారు. ఏకంగా 100 మిలియన్ డాలర్ల విలువ చేసే బంగారాన్ని ఇచ్చేందుకు ఆఫర్ చేశారు. కానీ, డెన్మార్క్ దానిని తిరస్కరించింది. గ్రీన్‌లాండ్ విక్రయానికి లేదని, భవిష్యత్తులో కూడా అమ్మే ప్రసక్తే లేదని ఆ దేశ ప్రధాని మ్యూట్ బౌరప్ ఎగిడే ఇటీవల స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.

## అలాంటి పోలీసు అధికారులను శాశ్వతంగా తొలగించాలి

**హైదరాబాద్, :** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణ లంచాలకు అడ్డాగా మారిందని బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ విమర్శించారు. గతంలో కానిస్టేబుల్, ఎస్సై, సీఐ లంచాలు తీసుకోవాలంటే భయపడేవారని... కానీ ఇప్పుడు పరిస్థితి మొత్తం మారిపోయిందని అన్నారు. ఇటీవల కరీంనగర్ జమ్మికుంట పీఎస్ కు చెందిన సీఐ రూ. 3 లక్షల లంచం తీసుకున్నారంటూ ఓ బాధితుడి ఆడియో వైరల్ అయిందని చెప్పారు. తాజాగా తన సొంత నియోజకవర్గం గోషామహల్ పరిధిలోని సాయినాథ్ గంజ్ పీఎస్ ఇన్స్ పెక్టర్ బాబూ చౌహాన్... ఒక కేసులో నిందితుడి పేరును తొలగించడానికి రూ. 50 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారని తెలిపారు. ఈ ఏడాది ఎంతో మంది పోలీసు అధికారులు లంచాలు తీసుకుంటూ పట్టుబడ్డారన్నారు. ప్రజలకు రక్షణగా ఉండాల్సిన, సమాజానికి అండగా నిలవాల్సిన పోలీసులు ఇలా లంచాలు తీసుకుంటే ప్రజలకు న్యాయం ఎలా దొరుకుతుందని ప్రశ్నించారు. ప్రతి పోలీస్ స్టేషన్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లంచాలు తీసుకునే అధికారులను విధుల నుంచి శాశ్వతంగా తొలగించేలా ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్నారు.

## రాజీనామాకు కారణం వ్యక్తిగతమే..
## విజయసాయి రెడ్డి స్పష్టీకరణ

**అమరావతి,:** పదవుల కోసమో, కేసుల మాఫీ కోసమో తాను ఎంపీ పదవికి రాజీనామా చేయలేదని మాజీ ఎంపీ, వైసీపీ నేత విజయసాయి రెడ్డి స్పష్టం చేశారు. ఎంపీ పదవికి రాజీనామా చేయడానికి కారణం పూర్తిగా వ్యక్తిగతమని వివరణ ఇచ్చారు. దైవాన్ని నమ్మే వ్యక్తిగా అబద్ధాలు చెప్పడం, మోసం చేయడం తనకు తెలియదన్నారు. కేసులను ధైర్యంగా ఎదుర్కొంటానని, దేనికీ ఎవరికీ భయపడబోనని తేల్చిచెప్పారు. శనివారం ఉదయం రాజ్యసభ చైర్మన్ (ఉపరాష్ట్రపతి)కి రాజీనామా పత్రం అందించానని, ఆయన ఆమోదం తెలిపారని విజయసాయి రెడ్డి తెలిపారు. రాజీనామా గురించి వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ తో ఫోన్ లో మాట్లాడానని చెప్పారు. అన్నీ వివరంగా మాట్లాడాకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. ఇకపై తాను రాజకీయాలకు దూరంగా ఉంటానని విజయసాయి రెడ్డి స్పష్టం చేశారు. తనకు ఎలాంటి వ్యాపారాలు లేవని ఈ సందర్భంగా క్లారిటీ ఇచ్చారు. వైఎస్ కుటుంబంతో తనకు మూడు తరాలుగా అనుబంధం ఉందని గుర్తుచేశారు. వైఎస్ కుటుంబంతో తనకు ఎన్నడూ విభేదాలు లేవని, ఆ కుటుంబానికి తాను ఎన్నడూ వ్యతిరేకంగా మాట్లాడలేదని తెలిపారు. నిరంతరం తాను పార్టీ కోసమే పనిచేశానని చెప్పారు. తన రాజీనామాపై జరుగుతున్న తప్పుడు ప్రచారం ఆపాలని విజయసాయి రెడ్డి మీడియాకు విజ్ఞప్తి చేశారు. కేవీ రావుతో తనకెలాంటి పరిచయం లేదని, ఎక్కడైనా ఎదురుపడితే నమస్కారం అంటే నమస్కారం అని పలకరించుకోవడం వరకేనని తెలిపారు. తాను రాజకీయాల్లోకి ప్రవేశించిన రోజులు వేరు.. ఇప్పుడున్న రాజకీయ పరిస్థితులు వేరని విజయసాయి రెడ్డి తెలిపారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్రానికి, పార్టీకి తాను న్యాయం చేయలేననే భావనతోనే రాజీనామా చేశానని చెప్పారు. తనకన్నా మెరుగ్గా పనిచేసే నేత తన స్థానంలోకి వస్తే ప్రజలకు ప్రయోజనం కలుగుతుందనే ఉద్దేశమే తప్ప వేరే కారణంలేదన్నారు. కాకినాడ పోర్టు వ్యవహారంలో నమోదైన కేసులో ఈడీ తనను ఏ2 గా చేర్చించిందని చెప్పారు. ఆ కేసును తాను చట్టపరంగానే డీల్ చేస్తానని వివరించారు. 'నా పిల్లల సాక్షిగా చెబుతున్నా.. కాకినాడ పోర్ట్ వ్యవహారంలో నాకు సంబంధం లేదు' అని అన్నారు. ప్రస్తుతం తాను తన ఎంపీ పదవికి రాజీనామా చేశానని, వైసీపీ పార్టీకి ఇంకా రాజీనామా చేయలేదని తెలిపారు. నేడో రేపో పార్టీకి కూడా రాజీనామా చేస్తానని విజయసాయి రెడ్డి వివరించారు. బెంగళూరులో ఒక ఇల్లు, విజయవాడలో ఉన్న రెండు ఇళ్లల్లో ఒకటి మాత్రమే తనదని, విశాఖపట్నంలో ఓ అపార్ట్ మెంట్ ఉందని.. ఇవికాకుండా తనకు ఎలాంటి ఆస్తులు లేవని విజయసాయి రెడ్డి స్పష్టం చేశారు.

## ఢిల్లీ బీజేపీ తుది మేనిఫెస్టోలో కీలక హామీలివే..

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా షా మాట్లాడుతూ 'బీజేపీ మేనిఫెస్టోలో బూటకపు వాగ్దానాలు లేవు. ఢిల్లీలో చేపట్టాల్సిన పనుల జాబితా మాత్రమే ఉంది. ఢిల్లీకి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఆప్ ప్రభుత్వం విఫలమైంది. కలుషితమైన యుమునా నదిని శుభ్రం చేయించలేదు. ప్రజలకు సరైన తాగునీటి సౌకర్యం కల్పించలేదు. దేశ రాజధానిని కాలుష్య రహితంగా మార్చలేదు. గత ప్రభుత్వంలో కేజ్రీవాల్ నేతృత్వంలో ఢిల్లీలో అవినీతి మరింతగా పెరిగిపోయింది. ఢిల్లీలో రోడ్ల నిర్మాణానికి రూ. 41 వేల కోట్లు, రైల్వే లైన్ల కోసం రూ. 15 వేల కోట్లు, ఎయిర్‌పోర్టుకు రూ. 21 వేల కోట్లను కేంద్రం అందించింది. పేదల సంక్షేమ పథకాలను నిలిపివేయం. చేసిన వాగ్దానాలను కచ్చితంగా మా పార్టీ అమలు చేస్తుంది. బీజేపీ అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో యుమునా నదిని పూర్తిగా శుభ్రం చేయిస్తాం. గిగ్ వర్కర్ల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తుంది. 1,700 అనధికార కాలనీలలో కొనుగోలు, అమ్మకంతో పాటు నిర్మాణం, యజమానులకు పూర్తి యాజమాన్య హక్కులు కల్పిస్తాం. రూ. 10 లక్షల ఆరోగ్య బీమా, రూ.5 లక్షల ప్రమాద బీమా అందిస్తాం' అని అమిత్‌షా హామీ ఇచ్చారు. కాగా, ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. 8వ తేదీన ఫలితాలు వెలువడనున్నాయి. బీజేపీ తన మేనిఫెస్టోలో ప్రధానంగా మహిళలకు రూ.2500 నగదు, సబ్సిడీపై రూ.500కే గ్యాస్ సిలిండర్లు లాంటి కీలక హామీలిచ్చింది. ఈ ఎన్నికల్లో ప్రధాన పోటీ బీజేపీ, ఆప్ మధ్యే ఉండనుంది.

## తెలంగాణా మాజీ సీఎం కేసీఆర్ ఇంట తీవ్ర విషాదం..

మొదటి పేజి తరువాయి

ప్రతి సంవత్సరం అక్కాచెల్లెళ్లతోటి కెసిఆర్ రాఖీ కట్టించుకుంటారు. కేసీఆర్ సోదరి మృతి పట్ల బీఆర్ఎస్ శ్రేణుల సంతాపం కేసీఆర్ వారిపట్ల ఎంతో ప్రేమను వ్యక్తం చేస్తారు. ప్రస్తుతం సోదరి సకలమ్మ మృతితో కేసీఆర్ బాధాతప్త హృదయంతో ఉన్నారు. ఇక కేసీఆర్ సోదరి చీటీ సకలమ్మ భర్త హన్మంత రావు కొన్నేళ్ళ క్రితం మరణించారు. ఆమెకు ముగ్గురు పిల్లలు. కేసీఆర్ సోదరి మృతి పట్ల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రముఖులు సంతాపాన్ని తెలియజేస్తున్నారు. కెసిఆర్ ఈ వేదన నుంచి త్వరగా కోలుకోవాలని వారంతా కోరుతున్నారు.

## ఏపీ హైకోర్టులో ఇద్దరు అదనపు
## న్యాయమూర్తుల ప్రమాణ స్వీకారం

**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో కొత్తగా నియమితులైన ఇద్దరు అదనపు న్యాయమూర్తులు ప్రమాణస్వీకారం చేశారు. జస్టిస్ అవధానం హరిహరనాథ శర్మ, జస్టిస్ డా.యడవల్లి లక్ష్మణరావు లతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రమాణం చేయించారు. అదనపు న్యాయమూర్తులుగా వీరిరువురు శుక్రవారం బాధ్యతలు చేపట్టడంతో హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 30 కి చేరింది. వీరిరువురిని పదోన్నతిపై హైకోర్టు న్యాయమూర్తులుగా నియమించాలని కోరుతూ కొన్ని రోజుల క్రితం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని కొలీజియం కేంద్రానికి సిఫార్సు చేసిన విషయం తెలిసిందే. ఈ సిఫార్సు మేరకు వీరిరువురిని అదనపు న్యాయమూర్తులుగా నియమించేందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 22న ఆమోద ముద్రవేయడం జరిగింది. హైకోర్టు మొదటి కోర్టు హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు, అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కె.చిదంబరం, డిప్యూటీ సొలిసిటర్ జనరల్ పి పొన్నారావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెండా లక్ష్మీనారాయణ, అదనపు అడ్వకేట్ జనరల్ ఇ సాంబశివ ప్రతాప్, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ (ఎఫ్ఎసి) శ్రీనివాస శివరాం, పలువురు రిజిస్ట్రార్లు, బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌కు ఇండోనేషియా అధ్యక్షుడు..
## ఇరు దేశాల మధ్య కీలక ఒప్పందాలు



మొదటి పేజి తరువాయి

10 సభ్య దేశాలు కలిగిన ఆసియాన్‌తో పాటు ఇండో పసిఫిక్ కూటమిలో ఇండోనేషియాకు భారత్ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపర్చుకునేందుకు ఇండోనేషియా కూడా సిద్ధంగా ఉందని ఆ దేశ అధ్యక్షుడు సుబియాంటో అన్నారు. ఫిన్‌టెక్, ఏఐ, ఐవోటీ, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి రంగాల్లో సహకారాన్ని మరింత పెంపొందించుకోవాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.

# కష్టం వచ్చినప్పుడే నాయకుడి విలువ తెలుస్తది..

మొదటి పేజి తరువాయి



ట్రయల్ రన్స్‌లో భాగంగా శ్రీ మాతా వైష్ణో దేవి కత్రా స్టేషన్ నుంచి శ్రీనగర్ స్టేషన్ వరకూ వందే భారత్ రైలు పరుగులు పెట్టింది. కాగా, ఇప్పటికే సెమీ హైస్పీడ్ వందే భారత్ రైళ్లు దేశ వ్యాప్తంగా పలు మార్గాల్లో దూసుకెళ్తున్న విషయం తెలిసిందే. ఈ రైళ్లకు ప్రయాణికుల నుంచి ఆదరణ లభిస్తున్నది. దీంతో మరిన్ని మార్గాలకు ఈ రైళ్లను కేంద్ర విస్తరిస్తోంది. ఈ క్రమంలోనే ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్ లింక్ లో కశ్మీర్ నుంచి న్యూఢిల్లీకి అనుసంధానించే వందే భారత్ రైలును ఈ ఏడాది ప్రారంభించేందుకు కేంద్ర సిద్ధమైంది. మొత్తం 272 కిలోమీటర్ల మేర ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్వే లింక్ ప్రాజెక్టును నిర్మించారు. ఈ లింక్ ప్రాజెక్ట్ దాదాపు పూర్తైంది. కత్రా, రియాసి మధ్య కొంత మేర పెండింగ్‌లో ఉంది. ఇది మరికొన్ని రోజుల్లోనే పూర్తి కానుంది. ఈ ప్రాజెక్ట్ పూర్తయ్యాక రైళ్లు రియాసి జిల్లాలోని అంజి వంతెన, చీనాబ్ వంతెన ద్వారా ఉధంపూర్, జమ్ము, కాట్రా గుండా వెళతాయి. సంగల్దాన్, బనిహాల్ మీదుగా నేరుగా శ్రీనగర్, బారాముల్లా చేరుకుంటాయి. దీంతో రోడ్డు మార్గంతో పోలిస్తే ఆరు గంటలు ఆదా అవుతుంది. ప్రయాణం కూడా చాలా సులభతరం. ఇక కశ్మీర్ లోయ వరకూ సౌకర్యవంతంగా ప్రయాణాన్ని అందించేందుకు ఈ మార్గంలో నడిచే మొదటి రైలుగా వందేభారత్‌ను ఎంపిక చేశారు. ఇందులో భాగంగానే ఈ రైలుకు ప్రత్యేక ఫీచర్లు అనుసంధానించారు. కశ్మీర్ లోయలో అత్యధిక స్థాయిలో ఉష్ణోగ్రతలు ఉంటాయి. దీంతో బయట విపరీతమైన మంచు కురుస్తున్నా లోపల ఉన్న ప్రయాణికులు వెచ్చదనాన్ని ఆస్వాదించేలా ఈ రైలును రైల్వే శాఖ ప్రత్యేకంగా రూపొందించింది. తక్కువ ఉష్ణోగ్రతల కారణంగా రైల్లోని నీరు గడ్డకట్టకుండా ఉండేందుకు అధునాతన వ్యవస్థను ఉపయోగిస్తున్నారు. ఇక వందేభారత్ టికెట్ ధర విషయానికి వస్తే.. ఢిల్లీ నుంచి కశ్మీర్‌కు కేవలం రూ.1,500 నుంచి రూ.2100గా నిర్ణయించినట్లు తెలుస్తున్నది. రైలు మార్గమధ్యలో జమ్ము, శ్రీమాతా వైష్ణోదేవి కత్రాలో స్టాప్స్ ఉండనున్నట్లు సమాచారం.

చీనాబ్ రైలు వంతెన

చీనాబ్ రైలు వంతెనను భారతీయ రైల్వే ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించింది. ఉక్కు, కాంక్రీట్‌తో నిర్మించిన ఈ వంతెన జమ్మూ కశ్మీర్‌లోని జమ్మూ డివిజన్ రియాసి జిల్లా బక్కల్ - కౌరీ మధ్య ఉంది. కశ్మీర్‌ను భారత్‌లోని మిగతా ప్రాంతాలతో అనుసంధానించేందుకు చేపట్టిన ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్వే లింక్ ప్రాజెక్టులో భాగంగా చీనాబ్ వంతెనను నిర్మించారు. నదీ గర్భం నుంచి 359 మీటర్ల ఎత్తున చీనాబ్ నదిపై 1,315 మీటర్ల పొడవైన వంతెనను నిర్మించారు. చైనాలోని బెయిపాన్ నదిపై నిర్మించిన 275 మీటర్ల పొడవైన షుబాయ్ రైల్వే వంతెన పేరుపై ఉన్న ప్రపంచ రికార్డును ఇది అధిగమించింది. ఇక పారిస్‌లోని ప్రఖ్యాత ఐఫిల్ టవర్‌తో పోలిస్తే దీని ఎత్తు 30 మీటర్లు ఎక్కువగా ఉండటం విశేషం. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ఈ రైల్వే వంతెన నిర్మాణం దాదాపు పూర్తైంది.

# 2024 బెస్ట్ టీ20 టీమ్‌ని ప్రకటించిన ఐసీసీ.. కెప్టెన్‌గా రోహిత్ శర్మ..!

మొదటి పేజి తరువాయి







టీ20 ప్రపంచకప్-2024 తర్వాత టీ20 ఇంటర్నేషనల్ నుంచి రోహిత్, విరాట్ రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక వుమెన్స్ జట్టులో ముగ్గురు భారత ప్లేయర్‌కు చోటు దక్కింది. స్మృతి మంధాన, రిచా ఘోష్, దీప్తి శర్మ బెస్ట్ టీమ్‌లో ఐసీసీ చోటు కల్పించింది. అత్యధికంగా భారత జట్టు నుంచి ముగ్గురు, దక్షిణాఫ్రికా నుంచి ఇద్దరికి చోటు దక్కగా.. జట్టు కెప్టెన్సీగా సౌతాఫ్రికా ప్లేయర్ ఎల్ వోల్వార్డ్‌ను ఎంపిక చేసింది.

బెస్ట్ టీమ్‌లో ఉన్నది ఎవరు..?

భారత్ నుంచి నలుగురు, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, పాకిస్తాన్, వెస్టిండీస్, ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక, జింబాబ్వే నుంచి ఒక్కొక్కరు ఎంపికయ్యారు. భారత్ నుంచి రోహిత్‌తో పాటు ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, పేసర్ జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ ఉన్నారు. జట్టులో ఆస్ట్రేలియాకు చెందిన ట్రావిస్ హెడ్, ఇంగ్లాండ్‌కు చెందిన ఫిల్ సాల్ట్, వెస్టిండీస్‌కు చెందిన నికోలస్ పూరన్ (వికెట్ కీపర్), ఆఫ్ఘనిస్థాన్‌కు చెందిన రషీద్ ఖాన్, శ్రీలంకకు చెందిన వనిందు హసరంగా, జింబాబ్వేకు ప్లేయర్ సికందర్ చోటు దక్కించుకున్నారు. గతేడాది ప్రపంచకప్‌లో తొలిరౌండ్‌లోనే ఇంటిముఖం పట్టిన పాకిస్థాన్ జట్టు కెప్టెన్ బాబర్ అజామ్ సైతం టీ20 బెస్ట్ ప్లేయింగ్ 11లో చోటు దక్కించుకోవడం విశేషం.

రోహిత్ టీ20లో రాణించిన రోహిత్..

రోహిత్ శర్మ 2024లో 11 మ్యాచ్‌లలో 42 సగటుతో మరియు 160.16 స్ట్రయిక్ రేట్‌తో 378 పరుగులు చేశాడు. ఇందులో 121 పరుగులు బెస్ట్ స్కోర్. ఒకే ఒక్క సెంచరీ సాధించాడు. అదే సమయంలో ఆల్ రౌండర్ హార్దిక్ గతేడాది 17 మ్యాచుల్లో 352 పరుగులు చేసి 16 వికెట్లు పడగొట్టాడు. 50 పరుగులు అత్యుత్తమ స్కోర్ కాగా.. 20 పరుగులకు మూడు వికెట్లు పడగొట్టాడు. భారత్ టీ20 ప్రపంచకప్ విజయంలో కీలక పాత్ర పోషించిన బుమ్రా గతేడాది ఎనిమిది టీ20 మ్యాచ్‌లు ఆడి 15 వికెట్లు పడగొట్టాడు. ఏడు పరుగులకు మూడు వికెట్లు తీశాడు. అర్ష్‌దీప్ సైతం బౌలింగ్‌తో ఆకట్టుకున్నాడు. 18 మ్యాచ్‌లు ఆడి 13.50 సగటుతో 36 వికెట్లు తీశాడు. అతని అత్యుత్తమ బౌలింగ్ ప్రదర్శన తొమ్మిది పరుగులకు నాలుగు వికెట్లు.

ఐసీసీ మెన్స్ టీమ్ ఆఫ్ ది ఇయర్ 2024

రోహిత్ శర్మ (కెప్టెన్-భారత్), ట్రావిస్ హెడ్ (ఆస్ట్రేలియా), ఫిల్ సాల్ట్ (ఇంగ్లండ్), బాబర్ అజామ్ (పాకిస్థాన్), నికోలస్ పూరన్ (వికెట్ కీపర్), సికందర్ రజా (జింబాబ్వే), హార్దిక్ పాండ్యా (భారత్), రషీద్ ఖాన్ (ఆఫ్ఘనిస్థాన్), వనిందు హసరంగా (శ్రీలంక), జస్ప్రీత్ బుమ్రా (భారత్), అర్ష్‌దీప్ సింగ్ (భారత్).

ఐసీసీ ఉమెన్స్ టీ20 టీమ్ ఆఫ్ ది ఇయర్ 2024

ఎల్ వోల్వార్డ్ (కెప్టెన్-దక్షిణాఫ్రికా), మారిజాన్ కాప్ (దక్షిణాఫ్రికా), స్మృతి మంధాన (భారత్), రిచా ఘోష్ (వికెట్ కీపర్-భారతదేశం), దీప్తి శర్మ (భారత్), చమరి అటపట్టు (శ్రీలంక), హేలీ మాథ్యూస్ (వెస్టిండీస్), నాట్ సెవార్డ్ బ్రంట్ (ఇంగ్లాండ్), మెల్లీ కర్ (ఆస్ట్రేలియా), ఓర్లా ప్రెండర్‌గాస్ట్ (ఐర్లాండ్), సాడియా ఇక్బాల్ (పాకిస్థాన్).

## రేషన్ కార్డులు, కొత్త పథకాలపై సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

మొదటి పేజి తరువాయి

అలాగే, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు.. ఇలా నాలుగు పథకాలను ఆదివారం లాంఛనంగా ప్రారంభించబోతున్నట్టు సీఎం తెలిపారు. తెలంగాణలో నేడు ప్రారంభించే నాలుగు పథకాలపై సీఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రులు, అధికారులు హాజరయ్యారు. ఈ సమీక్షలో రేవంత్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పదేళ్లుగా గ్రామ సభలు లేకపోవడంతో ప్రజల్లో గందరగోళం నెలకొంది. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అర్హులందరికీ ఒకటి, రెండు రోజులు ఆలస్యం అయినా రేషన్ కార్డులు వస్తాయి. అధికారులు సమయస్ఫూర్తితో ప్రజలకు సమాధానం చెప్పాలి. చివరి లబ్ధిదారుడి పేరు లిస్టులో చేర్చే వరకు ప్రక్రియ కొనసాగుతూనే ఉంటుంది. నేడు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు నాలుగు పథకాలను లాంఛనంగా ప్రారంభించబోతున్నాం. హైదరాబాద్ మినహా రాష్ట్రంలోని అన్ని మండలాల్లో మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేయండి. నాలుగు పథకాలకు ఒక్కో పథకానికి ఒక్కో అధికారి చొప్పున గ్రామానికి నలుగురు మండల స్థాయి అధికారులను నియమించాలి. ఫిబ్రవరి మొదటివారం నుంచి మార్చి 31లోగా రాష్ట్రంలోని మిగతా గ్రామాల్లో లబ్ధిదారులకు పథకాలు అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలి. మార్చి 31లోపు నాలుగు పథకాలు వంద శాతం అమలు జరిగేలా చూడాలి. నిజమైన లబ్ధిదారులకు ఒక్కరికి కూడా అన్యాయం జరగకూడదు. అనర్హులకు లబ్ధి చేకూరిస్తే అధికారులపై చర్యలు తప్పవు అంటూ హెచ్చరించారు.

## ప్రపంచానికి అన్ని సేవలు ఇవ్వగలిగే స్థాయికి ఏపీ

మొదటి పేజి తరువాయి

నాలుగురోజుల పాటు దావోస్‌లో జరిగిన పెట్టుబడుల సదస్సులో పాల్గొని రాష్ట్రానికి తిరిగి వచ్చిన సందర్భంగా శనివారం ఆ వివరాలను, పెట్టుబడుదారులతో చేసుకున్న ఒప్పందాలను మీడియా సమావేశంలో వెల్లడించారు. దావోస్ అనేది కార్పొరేట్ కంపెనీలు, వివిధ దేశాల ప్రతినిధులు వచ్చే కేంద్రమని, అందరినీ ఒకేచోట కలుసుకుని, ప్రపంచంలో వచ్చే ఆధునిక ఆలోచనలు , ట్రెండ్స్ తెలుసుకునే అవకాశముంటుందని పేర్కొన్నారు. 1997నుంచి ప్రతిసారి తాను దావోస్‌కు వెళ్తున్నానని తెలిపారు. ఈసారి దావోస్‌లో జరిగిన సమావేశంలో ఏపీలో గ్రీన్ ఎనర్జీ , గ్రీన్ హైడ్రోజన్ , ఏఐ అనే కీలక అంశాలను వివరించానని అన్నారు. అనేక మల్టినేషనల్ కంపెనీలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకువచ్చాయని వివరించారు. కేంద్రం కూడా రాష్ట్రం అభివృద్ధికి సహకారం అందిస్తుందని అన్నారు. రామాయంపట్నంలో రూ. 95 వేల కోట్లతో పెట్రో కెమికల్ కాంప్లెక్స్, ఎల్జీ కంపెనీ రూ. 5వేల కోట్లతో పెట్టుబడులు, రూ. 65 వేల కోట్లతో రిలయెన్స్ బయో ఫ్యూయల్ ప్లాంట్ ఏర్పాటు, విశాఖలో ఐటీ రంగంలో భారీ పెట్టుబడులు రాబోతున్నాయని వెల్లడించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం రూ. 13 వేల కోట్లను ఆర్థిక ప్యాకేజీ కింద ఇవ్వడం అసాధారణమైన విషయమని అన్నారు. అనకాపల్లి వద్ద రూ. 1.35 లక్షల కోట్లతో స్టీల్‌ప్లాంట్ వస్తోందని అన్నారు. మొత్తంగా గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి రూ. 10 లక్షల కోట్లు పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. అమరావతిని అద్భుత నగరంగా తీర్చిదిద్దబోతున్నామని చంద్రబాబు వివరించారు. పోలవరం ప్రాజెక్టును గాడిలో పెట్టి పనులు వేగవంతం చేశామని , 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేస్తామని ధీమాను వ్యక్తం చేశారు. దావోస్ వెళ్లి ఎన్ని ఒప్పందాలు చేశారని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.

## పోచారంలో కూల్చివేతలపై స్పందించిన హైడ్రా కమిషనర్

హైదరాబాద్: పోచారంలో కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ స్పందించారు. భద్రత పేరిట 200 ఎకరాల చుట్టూ కాంపౌండ్ వాల్ కట్టారని.. అన్ని విషయాల్లో నిబంధనలు ఉల్లంఘించారని రంగనాథ్ తెలిపారు. పదుల ఎకరాల్లో ప్రభుత్వ భూమిని లాక్కొని.. ఎన్ఎంఆర్ సంస్థ కాంపౌండ్ వాల్ కట్టింది. బాధితుల ఫిర్యాదు మేరకు విచారణ కొనసాగుతోందన్నారు. కాగా, ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా పోచారం మున్సిపాలిటీలో కూడా హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. పలు కాలనీలకు, నివాస ప్రాంతాలకు వెళ్లేందుకు అవకాశం లేకుండా నిర్మించిన దివ్యనగర్ లే అవుట్ చుట్టూ ఉన్న ప్రహరీ గోడను అధికారులు తొలగిస్తున్నారు. పోచారం మున్సిపాలిటీలో ఉన్న దివ్య లే అవుట్ మొత్తం విస్తీర్ణం 200 ఎకరాల వరకూ ఉంటుంది. ఇందులో మొత్తం 2218 ప్లాట్లు వేశారు. ఈ ప్లాట్లలో 30 శాతం నల్ల మల్లారెడ్డివేసంటూ ఆరోపణలు ఉన్నాయి. ఇక, దివ్యనగర్ లే అవుట్ చుట్టూ ఉన్న ప్రహరీ కూల్చివేతతో మార్గం సుగమం అయిన కాలనీలు.. ఏకశిలా లే ఔట్, వెంకటాద్రి టౌన్‌షిప్, సుప్రభాత్ వెంచర్ -1 , మహేశ్వరి కాలనీ, కచ్చవాణి సింగారం, ఏకశిలా - పీర్జాదిగూడ రోడ్డు, బాలాజీనగర్, సుప్రభాత్ వెంచర్ -4 , వీజీహెచ్ కాలనీ, ప్రతాప్ సింగారం రోడ్డు, సుప్రభాత్ వెంచర్ -2, 3, సాయిప్రియ, మేడిపల్లి, పర్వతపురం, చెన్నారెడ్డి కాలనీ, హిల్స్ వ్యూ కాలనీ, ముత్తెల్లిగూడగా ఉన్నాయి.

## ఇందిరమ్మ ఇళ్లపై వ్యాఖ్యలు..బండి సంజయ్‌కి పీసీసీ చీఫ్ కౌంటర్



హైదరాబాద్: ఇందిరమ్మ ఇళ్ల పథకంపై కేంద్రమంత్రి బండి సంజయ్‌కి పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. శనివారం(జనవరి25) మహేష్‌కుమార్‌గౌడ్ గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. 'బండి సంజయ్ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు. ప్రధానమంత్రి ని గౌరవిస్తాం. ఇంధిరమ్మ త్యాగం ముందు మీరు, మీ మోదీ ఎంత. ఇంధరమ్మను బండి సంజయ్ అవమానిస్తున్నారు. బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి. కాంగ్రెస్ మాట ఇస్తే మడమ తిప్పదని రేపు నాలుగు పథకాలు ప్రారంభించి మరోసారి నిరూపించుకోబోతున్నాం. రేపు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు పండుగ జరుపుకోవాలి. పదేళ్లలో బీఆర్ఎస్ కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు. ఇండ్లు ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుతో అయినా గత పాలకులకు కనివిప్పు కలగాలి. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేల అనుచరులకే సంక్షేమ పథకాలు వచ్చాయి. మా ప్రభుత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలే లబ్ధిదారుల లిస్ట్‌లో పేరు లేదని ఫిర్యాదు చేస్తున్నారు. మేం ఎవరిపై కక్ష సాధింపు చర్యలు చేపట్టలేదు. తప్పు చేస్తే మాత్రం చర్యలు తప్పవు'అని మహేశ్ గౌడ్ స్పష్టం చేశారు. కాగా, ఇందిరమ్మ పేరు పెడితే ఒక్క ఇల్లు కూడా కేంద్రం ఇవ్వదంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ షాకింగ్ కామెంట్స్ చేశారు. 'ప్రధానమంత్రి ఆవాస్ యోజన' పేరు పెడితేనే నిధులిస్తామంటూ తేల్చి చెప్పారు. కాంగ్రెస్ ఫొటోలు పెడితే రేషన్ కార్డులు ఇవ్వం.. మేమే ముద్రించి ప్రజలకు రేషన్‌కార్డులు ఇస్తామని బండి సంజయ్ చెప్పారు. కరీంనగర్‌లో మేయర్, కార్పొరేటర్లు బీజేపీలోకి చేరిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ఇచ్చిన నిధులు, చేసిన అభివృద్ధి గుర్తించి బీజేపీలో చేరడం సంతోషమన్నారు బీఆర్ఎస్ హయాంలో చాలా ఇబ్బందులు పెట్టారు. రాజకీయ ఒత్తిళ్లతో బీఆర్ఎస్‌లో ఉన్న సునీల్‌రావు కూడా ఏం చేయలేకపోయారు. నేను హైదరాబాద్‌లో మీటింగ్‌లో గొడవ చేసిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వానికి వార్నింగ్ ఇచ్చాక నిధులు విడుదల చేశారని బండి సంజయ్ చెప్పారు.

# దావోస్ పర్యటనకు ఆద్యుడిని నేనే..
# 1997 నుంచి వెళుతున్నా: చంద్రబాబు

మొదటి పేజి తరువాయి



తన దావోస్ పర్యటనవివరాలనుమీడియాతో పంచుకున్నారు. 1997లోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి హోదాలో దావోస్ లో పర్యటించానని చంద్రబాబు తెలిపారు. అప్పటి నుంచి సీఎంగా ఉన్న ప్రతి టర్మ్ లోనూ దావోస్ లో పర్యటించి రాష్ట్రానికి విదేశీ పరిశ్రమలను తీసుకొచ్చానని వివరించారు. ఒకప్పుడు ఐటీ గురించి అంతా మాట్లాడుకునే వారని, ఆ సమయంలో తాము హైటెక్ సిటీ నిర్మించామని చంద్రబాబు గుర్తుచేశారు. తొలుత హైటెక్ సిటీని రికార్డు సమయంలో నిర్మించామని, అది పూర్తయ్యాక కంపెనీలను ఆహ్వానించామని వివరించారు. అక్కడ హైటెక్ సిటీతో పాటు సైబర్ సిటీ నిర్మాణం చేపట్టామని తెలిపారు. అప్పట్లో తాను, ఎస్ఎం కృష్ణ విదేశీ పెట్టుబడుల కోసం ఎంతో కష్టపడ్డామని గుర్తుచేసుకున్నారు. 1995 లో ఇన్ ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ), ఇప్పుడు 2025లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ (ఏఐ) యుగమని చంద్రబాబు చెప్పారు. తొలినాళ్లలో దావోస్ వెళ్లినపుడు హైదరాబాద్ పేరు చెబితే ఎవరికీ తెలిసేది కాదని, అదెక్కడ ఉందని అడిగే పరిస్థితి ఉండేదని తెలిపారు. అప్పట్లో హైదరాబాద్ కు సరైన ఎయిర్ పోర్ట్ కూడా లేదని చెప్పారు. అలాంటి సమయంలో హైటెక్ సిటీని 14 నెలల్లోనే నిర్మించి, విదేశీ కంపెనీలను ఆహ్వానించామని వివరించారు. అప్పట్లో ఐటీ, ఇప్పుడు ఏఐ యుగం కొనసాగుతోందన్నారు. దావోస్ పర్యటనలో భాగంగా బిల్ గేట్స్ ను కలిశానని, ఆయన కూడా హైదరాబాద్ గురించి ప్రస్తావించారని చెప్పారు. అప్పట్లో తాను హైదరాబాద్ ను ప్రమోట్ చేసిన విషయాన్ని, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ను ప్రమోట్ చేస్తున్న విషయాన్ని బిల్ గేట్స్ గుర్తుచేశారన్నారు. విధ్వంసానికి గురైన ఆంధ్రప్రదేశ్ ను ప్రమోట్ చేసేందుకు అన్ని వేదికలనూ ఉపయోగించుకుంటానని చంద్రబాబు వివరించారు.

భవిష్యత్ లో గ్రీన్ హైడ్రోజనే..

భవిష్యత్ లో ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ ఇండస్ట్రీలు, గ్రీన్ హైడ్రోజన్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కు మాత్రమే ప్రాధాన్యం ఉంటుందని చంద్రబాబు తెలిపారు. ఈసారి దావోస్ లో ఎక్కువగా గ్రీన్ ఇండస్ట్రీపైనే చర్చ జరిగిందని గుర్తుచేశారు. దాని తర్వాతి స్థానంలో ఏఐపైన చర్చ జరిగిందని వివరించారు. పకృతి వ్యవసాయం ముందుముందు ప్రాధాన్యం సంతరించుకుంటుందని, ఏపీలో ఇప్పుడు 10 లక్షల మంది పకృతి వ్యవసాయం చేస్తున్నారని చెప్పారు. 'దావోస్ అంటే క్రైటీరియా కాదు. అదొక నెట్ వర్కింగ్. ప్రభుత్వ అధినేతలే కాదు పారిశ్రామికవేత్తలూ చాలామంది వస్తారు. వారితో నెట్ వర్కింగ్ చేసుకోవాలి. నాలెడ్జ్ పెంచుకోవడం కోసమే దావోస్ కు వెళ్లాలి. అక్కడి నెట్ వర్క్ ను, పరిస్థితులను గమనించి ప్రపంచ పోకడను అర్థం చేసుకోవడంతో పాటు భవిష్యత్తు ఏ రంగానిది, ఎటువైపు అభివృద్ధి జరుగుతుందనేది ఊహించి అటువైపు రాష్ట్రాన్ని నడిపించాలి' అని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. దావోస్ లో తాను, మంత్రి లోకేశ్, మంత్రులు, అధికారులు.. ఇలా అందరమూ అన్ని వేదికలపై ఏపీని ప్రమోట్ చేశామని చంద్రబాబు పేర్కొన్నారు. జూరిచ్ లో దాదాపు 500 మంది తెలుగు వాళ్లు తనను కలిశారని, అందులో చాలామంది కంపెనీలు పెట్టి విజయవంతంగా నడిపిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం వంద దేశాల్లో తెలుగువాళ్లు ఉన్నారని, వచ్చే ఐదేళ్లలో ప్రపంచంలోని అన్ని దేశాల్లో తెలుగువాళ్లు ఉంటారని చంద్రబాబు పేర్కొన్నారు.

# పదిమందికి ఉపాధి కల్పిస్తున్న ఆదర్శ ఉపాధ్యాయుడు... క్రీస్తు రాజు...





భద్రాద్రి జిల్లా (స్టాఫ్ రిపోర్టర్) కొమ్ము శ్రీనివాసరావు. జనవరి..25, (శుభోదయం న్యూస్): వృత్తిరీత్యా అతను ఓ ఉపాధ్యాయుడు. పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించడంతోపాటు, స్కూలు ఖాళీ సమయంలో సెలవు దినాలలో పదిమందికి ఉపాధి కల్పించాలన్న తన మదిలో మెదిలిన ఆలోచనలకు, ఓ మంచి పనికి శ్రీ కార చుట్టాలనే పట్టుదలతో తను పుట్టి పెరిగిన వ్యవసాయ కుటుంబాన్ని గుర్తు చేసుకొని అతనికి చిన్ననాటి నుండి పండ్లతోటలపై ఉన్న మక్కువతో పండ్ల తోటలు పెంచుతూ పదిమంది కూలీలకు జీవనోపాధి కల్పిస్తున్న. గొర్తి క్రీస్తు రాజు గురించి ఓ మంచి కథనం. ప్రార్థించే పెదవులు కన్నా.. సహాయం చేసే చేతులు మిన్న.. అని పెద్దలంటారు. ఏదైనా ఎంత కష్టమైనా ఎంత నష్టమైన చేచి చూపాలన్న పట్టుదలతో గొర్తి క్రీస్తు రాజు అశ్వాపురం మండలంలోని నెల్లిపాకబంజర గ్రామానికి సమీపంలో సాగు భూమిని సుమారు 10 ఎకరాలు కౌలుకు తీసుకొని పండ్ల తోటలను సాగుచేస్తూ నిత్యం పదిమంది కూలీలకు జీవనోపాధి కల్పిస్తున్న గొర్తి క్రీస్తు రాజును మండల ప్రజలతోపాటు సాటి ఉపాధ్యాయులు జిల్లా వాసులు అభినందిస్తున్నారుమల్బ్రెర్రీ,జామ, సఫేదా, ఆపిల్ మరియు రేగు సంక్రమణం ద్వారా తయారయిన కాశ్మీరీ రేగు లాంటి పండ్ల మొక్కలను బంగ్లాదేశ్, తైవాన్ వంటి దేశ విదేశాల నుండి రకరకాల పండ్ల



మొక్కలను తెప్పించి, చీడపీడల నివారణ నుంచి పురుగుమందులు వాడకుండ సహజ సిద్ధంగా పండించి ఈ పండ్లను ఈ ప్రాంత వాసులకు అన్ని వర్గాల ప్రజలకు తక్కువ ధరలకే అందిస్తున్నామని గొర్తి క్రీస్తు రాజు వివరించారు. తైవాన్ దేశము నుండి ఒక్కో జామ మొక్క ఐదువేల రూపాయలకు తెప్పించి. ఆ మొక్కని అంటుగట్టి ఇక్కడి రైతులకు అట్టి జామ మొక్కను ఇప్పుడు రెండు వందల రూపాయలకే అందజేస్తున్నామని ఆయన చెప్పారు. బాంగ్లాదేశ్ నుండి తెప్పించిన రేగు మొక్క అంటు గట్టి ఇక్కడి రైతులకు కేవలం 70 రూపాయలకు అందజేస్తున్నామని ఆయన వివరించారు. పండ్ల తోటల. సీజన్ అయిపోయిన వెంటనే కూరగాయలైన టమోటా, బీర, బెండ, దోసకాయలు పండిస్తామని, నిరంతరం ఏదో ఒక పంటలు పండిస్తూ కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని అని చెప్పారు. ఇన్ని సంవత్సరాల పండ్ల తోటల పెంపకాలలో నష్టాలు వస్తున్నప్పటికీని పదిమంది కూలీలకు ఉపాధి దొరుకుతుందన్న ఆత్మసంతృప్తి నాకు చాలు అన్నారు. రైతు తన పది చేతివేళ్లను మట్టిలోకి పోతే గాని మన ఐదేళ్లు నోటిలోకి పోవు.. రైతు సేద్యం చేయకపోతే.. దేవుడికే లేదు నైవేద్యం అన్నారు.. నష్టం వస్తుందని తెలిసి కూడా పదిమందికి ఉపాధి కల్పించే ధైర్యవంతుడు రైతని ఆయన వివరించారు. వ్యవసాయం దండుగ కాదు.పండుగనే రోజులు రావాలని.. క్రీస్తు రాజు కోరారు. మట్టిని పిండి చేసి మనిషికి తిండి పెట్టె రైతే రాజుగా.. వ్యవసాయం చేసే ప్రతి రైతు రారాజుగా. పిలువబడి కొలవబడే రోజులు రావాలన్నారు. పకృతి వైపరీత్యాలు మీద ఆధారపడి రైతు పండించే పంటలకు. ప్రభుత్వం సరైన గిట్టుబాటు ధరలు కల్పించి రైతుకు అండగా నిలవాలని ఆయన కోరారు. ఒక సామాన్యుడి ఆరోగ్య పరిస్థితి బాగా లేనప్పుడు వైద్యం కోసం ఆసుపత్రికి వెళితే మందులతో పాటు పండ్లు. బలాలు తినమని చెప్తారు. అలాంటి వారికి సైతం తాజా పండ్లను అతి తక్కువ ధరలకు అందించేందుకు నేను ముందుంటానని ఆయన చెప్పారు. అశ్వాపురం మండలం జగ్గారం ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న. గొర్తి క్రీస్తు రాజు. మరికొన్ని వివిధ రకాల పండ్ల తోటలను పెంచి. రైతులకి ఆదర్శంగా నిలవాలని ఆశిద్దాం.

## పారదర్శకంగా ప్రజా పాలనను అందించడమే కాంగ్రెస్ లక్ష్యం

## పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి...




సంగెం : (శుభోదయం న్యూస్) : రాష్ట్రంలో పారదర్శకవంతమైన ప్రజా పాలనను అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన గ్రామ సభలను గ్రామ గ్రామాన నిర్వహిస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.॥శనివారం సంగెం మండలంలోని వెంకటాపురం గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డ్స్, ఇందిరమ్మ ఇండ్లు పంపిణి కార్యక్రమం పై ప్రజా పాలన గ్రామ సభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భముగా ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూప్రజలే పాలకులు– ఇది ప్రజా పాలన ప్రజల ఆర్థిక అభివృద్ధికి చిత్తశుద్ధితో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని,పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు రావడం జరుగుతుందని,అదేవిధంగా రేషన్ కార్డు లేనివారు ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని అన్నారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో మహిళలకు సంవత్సరానికి 12 వేల రూపాయలను రెండు విడుతలుగా అందేలా పథకం వర్తిస్తుందని తెలిపారు. ప్రజా పాలనలో, కులగణన సర్వేలో వచ్చిన దరఖాస్తులను, అర్హులైన వారి వివరాలు గ్రామ సభలలో చదివి వినిపిస్తూ ప్రజల మధ్యలో ఎంపికకు ఈ ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించే కార్యక్రమంలో భాగంగా గ్రామాలకు వచ్చే అధికారులకు గ్రామస్తులు సహకరించి ప్రభుత్వ పథకాల లబ్ధి పొందాలని సూచించారు.రైతు బంధు పేరుతో గత ప్రభుత్వ పాలకులు ఖజానాను ఖాళీ చేయడమే ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకొని రాష్ట్రంలో మిగులు బడ్జెట్ ఉన్న నిధులను కాజేసీ ప్రజలకు అప్పు చూపడం జరిగిందని మండిపడ్డారు.రైతు పండించే పంటకు రైతు భరోసా వర్తిస్తుందని,గుట్టలు షెడ్లు, బీడు భూములకు రైతు భరోసా వర్తించదని తెలిపారు.మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి అభివృద్ధి పనుల పేరుతో కాంట్రాక్టు పనుల కోసం కమిషన్ల కోసం చేసిన అవినీతి నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు అని 10 సంవత్సరాలు ఏమి చేయనివారు ఏ ముఖం పెట్టుకొని విమర్శలు చేస్తున్నారని అన్నారు.బిఆర్ఎస్ నాయకులు అబద్ధపు ప్రచారాలు చేస్తూ ప్రజలలో అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని, వారిని నమ్మే పరిస్థితులలో ప్రజలు లేరని అన్నారు.త్వరలోనే నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి వచ్చి, గ్రామాల్లో ఉన్న సమస్యలను తెలుసుకుని సత్వరమే పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడ పట్టణ పురపాలక సంఘ ఆవరణలో మహాత్మా గాంధీ విగ్రహ ఆవిష్కరణ

బిర్కూర్ మండలం, (శుభోదయం న్యూస్): బాన్సువాడ పట్టణ పురపాలక సంఘ ఆవరణలో మహాత్మా గాంధీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు.అనంతరం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బాన్సువాడ పురపాలక సంఘ పాలకవర్గ సభ్యుల వీడ్కోలు సమావేశంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి గారు,మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ మరియు పాలకవర్గ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు,అధికారులు, ప్రజలు..

**ఈ కార్యక్రమంలో పోచారం మాట్లాడుతూ...**





బాన్సువాడ పట్టణ తొలి మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన వ్యక్తి జంగం గంగాధర్రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల కంటే బాన్సువాడ మున్సిపాలిటీ ఒక అడుగు ముందులో ఉందని తెలిపారు.రాజకీయంగా పదవులు వస్తాయి, పోతాయి కానీ చేసిన పని శాశ్వతంగా ఉంటుంది, పని చేసి మంచి పేరు తెచ్చుకున్నారని అభినందించారు.పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్తు దీపాల పరిష్కారం చేశారు.మౌళిక సదుపాయాలను కల్పించే బాధ్యత ఎమ్మెల్యేదే అయినప్పటికి దానిని పూర్తి స్థాయిలో మెరుగుగా నడిచేలా చూసే బాధ్యత మున్సిపాలిటీ కౌన్సిల్ దే.అందరి మన్ననలు పొందేలా పనిచేసిన పాలకవర్గ సబ్యులకు ధన్యవాదాలు, అభినందనలు.రాబోవు రోజుల్లో ఎన్నికలు వచ్చే వరకు సబ్ కలెక్టర్, మేము ఉంటాము.జరిగిన అభివృద్ధి పనులు చెప్పక తప్పదు,వేరే వేరే పార్టీలలో ఉండచ్చు కానీ,కలిసి పనిచేసే సంస్కృతి బాన్సువాడ లో ఉంది,ఐదు ఏండ్లలో విమర్శలు, మనస్పర్థలు లేవు.ఏ పని చేయాలన్న ప్రజల, అధికారుల సహకారం లేనిది ఎం చేయలేము,సహకారం లేనిదే సరిఅయిన ఫలితాలు రావు.మున్సిపాలిటీ పరిధిలో 650 కోట్ల రూపాయలు అభివృద్ధికి వెచ్చించాం.గత ప్రభుత్వ సహకారంతో పనిచేశాను,ఆగిపోయిన పనులకు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి సహకారంతో నిధులు సమకూర్చుకుంటున్నాం, ఎన్నికల తరువాత రేవంత్ రెడ్డి కొత్త ప్రభుత్వం ఏర్పాటు తర్వాత 10 కోట్లు మంజూరు చేశారు.ఒక వార్డును ఆదర్శంగా తీర్చిదిద్ది,పట్టణ ప్రజలకు శుభ్రత గురించి వివరించాలని యోచన,శుభ్రత ద్వారా ఆరోగ్య పరిరక్షణ జరుగుతుంది.నేను ఎమ్మెల్యేగా అయిన సమయంలో రెండే మంచి నీటి ట్యాంకులు ఉండేవి, ఇప్పుడు 52 కోట్లతో అమృత్ 2.0 పథకం ద్వారా బాన్సువాడలో 50లక్షల లీటర్ల పైచిలుకు కెపాసిటీతో తాగునీటి ట్యాంకులు నిర్మిస్తాం, రాబోయే 50 సంవత్సరాల వరకు బాన్సువాడ పట్టణానికి తాగునీటి ఎద్దడి లేకుండా చేస్తాం.బాన్సువాడలో సుమారు 600 మంది మాత్రమే ఇండ్ల కోసం వార్డు సభలలో దరఖాస్తులు పెట్టుకున్నారు, ఇండ్ల అవసరం చాలా తక్కువగా ఉందని గ్రహించాం, వారికి ఇందిరమ్మ ఇండ్ల పేరుతో 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తాము, ఈ 5 లక్షల రూపాయలు ఇంటి ఆడబిడ్డ పేరుతో పూర్తిగా ఎటువంటి టాక్సులు లేకుండా లబ్ధిదారుల బ్యాంకు ఎకౌంటులోకి జమ చేయడం జరుగుతుంది.అనంతరం బాన్సువాడ పట్టణంలో నూతనంగా నిర్మించిన వైకుంఠ ధామం (హిందూ స్మశాన వాటిక) ను స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో ప్రారంభించిన పోచారం .

# పిపి నగర్ లో ఆసిఫ్ ఆధ్వర్యంలో సంధల్ ముబారక్ కార్యక్రమం

## ముఖ్యఅతిథిగా హాజరైన టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, (శుభోదయం న్యూస్) : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 డివిజన్ గాజులరామారంలో గల పి పి నగర్ లో ఆసిఫ్ ఆధ్వర్యంలో సంధల్ ముబారక్ కార్యక్రమంలో



ముఖ్యఅతిథిగా హాజరైన టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి గారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రషీద్ బేగ్ లాల్ మహమ్మద్, శ్రీధర్ వర్మ, వాసిం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## చలో నిజామాబాద్

## మాదిగలు, మాదిగ ఉపకులాల వారు తరలి రావాలి

## ఎంఆర్పీయస్ బీర్కూర్ మండల కన్వీనర్ మెక్క శివరాజ్



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): మాదిగలు, మాదిగ ఉప కులాల వారందరూ ఈనెల 25 వ తేదీన నిజామాబాద్ కు తరలి రావాలని ఎంఆర్పీయస్ బీర్కూర్ మండల కన్వీనర్ మెక్క శివరాజ్ అన్నారు. ఈ సందర్భంగా బీర్కూర్ మండల కేంద్రంలో గురువారం పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వెయ్యి గొంతులు లక్ష డబ్బులు కార్యక్రమానికి ఎంఆర్పీయస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ రేపు విచేస్తున్నారని అన్నారు. ప్రతీ మాదిగ జాతి బిడ్డ నిజామాబాద్ కు వచ్చేందుకు దృష్టి పెట్టాలని, ఈ విషయంపై మాదిగ మిత్రులు, మాదిగ మేధావులు, మాదిగ ఉద్యోగులు, మాదిగ యువతకు, మాదిగ ఉద్యమకారులకు సహకరించాలని అయన కోరారు. ఈ సమయంలోనే వర్గీకరణ సాధ్యమని, ఇలాంటి సమయం మళ్లీ రాదని, ఇప్పుడు వచ్చిన అవకాశం, సమయాన్ని ఎవరు కూడా వృధా చేయవద్దని, ప్రతీ ఒక్కరూ నిజామాబాద్ తరలి వచ్చి తమ ఐక్యతను చాటాన్నారు. దయచేసి ఇప్పుడు మన జాతిని కాపాడకపోతే మరెప్పుడు కూడా కాపాడుకోలేమన్నారు. వర్గీకరణను యావత్ సమాజం కోరుకుంటున్నదని, అన్ని కుల సంఘాలు, అన్ని పార్టీలు మద్దతు తెలుపుతున్నాయని పేర్కొన్నారు. మాదిగ మేధావులారా ఇప్పటికైనా మేల్కొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దండు అనిల్, గవ్వల సతీష్, సంగ నాని, బస యాదు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): కాంగ్రెస్ పార్టీ నాయకులు శశి కాంత్ మాట్లాడుతూ...అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకే గ్రామ సభలు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా,రేషన్ కార్డుల పంపిణీ తదితర కార్యక్రమాలను ఈనెల 26వ తేదీ నుంచి అందించడానికే ఈ గ్రామసభలు నిర్వహించుకున్నాం...అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం.. వాటిలో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో ప్రజాపాలన గ్రామసభ నిర్వహించడం జరుగుతుందిగ్రామ సభ ద్వారా గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుంది...ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిదారుల జాబితాలో పేరు లేకపోయిన నిరాశ పడవద్దని బాన్సువాడ నియోజకవర్గ %మీరూ% పోచారం శ్రీనివాసరెడ్డి మరియు ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, ఆధ్వర్యం లో అర్హులైన ప్రతి లబ్దిదారులకు ఈ పథకాలు అందిస్తాం అని. ఇది నిరంతర ప్రక్రియ దరఖాస్తు పెట్టుకుంటే సంబంధిత అధికారులు పరిశీలించి లబ్ధిదారులకు లబ్ది జరిగేలా చర్యలు చేపడతాం అని ఆయన పేర్కొన్నారు.

# మున్నూరు కాపు యూత్ ఆధ్వర్యంలో కిట్స్ పంపిణీ




బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): బీర్కూరు మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలో శనివారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మున్నూరు కాపు యూత్ సభ్యులు మార్చ్ ఫాస్ట్ కు సంబంధించిన కిట్స్ లను విద్యార్థిని, విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా బీర్కూర్ మున్నూరు కాపు మండల కమిటీ యువత మేకల గాలు తరుపున మేకల గంగవ్వ , మేకల రాములు, అమ్మా నాన్నల జ్ఞాపకార్థం జడ్.పి.హెచ్.ఎస్ ప్రిన్సిపాల్ వెంకటేష్ కు మార్చ్ ఫాస్ట్ కిడ్స్ లను అందజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బొగుడ మీది సాయి, ఉప అధ్యక్షులు, ధర్మ తేజ, సాయికుమార్, మేకలగాలు, గండ్యటం గంగాధర్, యమ నవీన్, భోనగిరి అనిల్, నారం మరిష్, మేకల రాములు, మందవాజ రాజు, పాల్గొన్నారు.

## పథకాల పేరుతో ప్రజలను గందరగోళం చేస్తున్న ప్రభుత్వం

## గుండు వెంకటనర్సు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి



మోత్కూరు, మండల రిపోర్టర్(శుభోదయం న్యూస్): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల లబ్ధి కోసమే, పథకాల పేరుతో ప్రభుత్వం, ప్రజలను గందరగోళానికి గురిచేస్తుందని, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు విమర్శించ్చారు. ఆయన మోత్కూర్ లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ... గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు, ఇండ్ల కోసం ఎదిరి చూస్తున్న ప్రజలకు, ప్రజా పాలన పేరుతో ధరకాస్థులు స్వీకరించి, అధికారులు సర్వే చేసి గ్రామ సభల్లో పెట్టిన లబ్దిదారుల జాబితాల్లో అనర్హుల పేర్లే ఎక్కువగా ఉండి, అర్హులైన వారి పేర్లు లేకపోవడం వల్ల ఎంతోమంది అర్హులైన పేదలు ఆందోళనలకు గురివుతున్నారని అన్నారు. ఎంతో పకడ్బందిగా అధికారులు ఇంటింటికి తిరిగి సర్వే చేసిన తరువాత కూడ ఇండ్లు, రేషన్ కార్డులు లేని అర్హులైన వారి పేర్లు జాబితాల్లో లేకపోవడం గందరగోళానికి దారితీస్తుందని అన్నారు. స్థానిక ఎన్నికల లబ్ధి కోసం, పథకాల పేరుతో గ్రామ సభల్లో ప్రచార అర్బటమే తప్ప, అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరగడం లేదని అన్నారు. ఇప్పటికయినా అధికారులు, ప్రభుత్వం స్పందించి అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికే సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

# అంబేద్కర్ చిత్ర పటం లేకుండా జెండా ఎగురవేస్తే చర్యలు తీసుకోవాలి



మోత్కూర్, మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): భారత సమస్తాన్ని అధిశాసన రూపంలో నడిపించే సుప్రీం పవర్ భారత రాజ్యాంగం ఇది అందరికి తేలిసిన విషయమే అందుకనే భారత గణతంత్ర దినోత్సవం– భారత రాజ్యాంగ అమలు చేసిన రోజును స్మరించుకుంటూ జనవరి 26 న జాతీయ జెండా వద్ద భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటం ఏర్పాటు చేసి జెండా ఆవిష్కరణ చెయ్యడానికి ముందు రోజుల్లోనే రాష్ట్ర కేంద్ర ప్రభుత్వలు ఆయా కార్యాలయాలకు అధికారిక సర్కిలర్స్ ఇస్తారు అయినా కూడా నిబంధనలకు విరుద్దంగా అంబేద్కర్ గారి ఫొటో పెట్టకుండా జాతీయ జెండా ఎగురవేయ్యడానికి ఏర్పాటు చేసి జెండా ఎగురవేస్తున్న అధికారులను విధులనుండి శాశ్వతంగా తొలగించాలి అదే విదంగా వివిధ ప్రయివేట్ కార్యాలయాల్లో మరియు సోషల్ ఆర్గనైజేషన్స్ తోపాటు వివిధ రాజకీయ పార్టీ కార్యాలయాల ముందు అంబేద్కర్ ఫొటో లేకుండా ఎవ్వరి ఇష్టం ఉన్నట్లు వాళ్ళు జాతీయ జెండా లు ఎగురవేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సి, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ అన్నారు ఈ కార్యక్రమంలో గడ్డం సాయి రామ్, దాసరి నరేష్, జిట్ట సాయి కుమార్ గడ్డం స్వామి, దాసరి నవీన్ కుమార్, కందుకూరి సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు కార్పెట్లు బహూకరణ




మోత్కూర్ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుజిలాపురం గ్రామానికి చెందిన సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ఈసీ మెంబర్, బిఆర్ఎస్ జిల్లా నాయకుడు డాక్టర్ కోక బిక్షం రూ.10 వేల విలువగల 10 కార్పెట్లు శనివారం పాఠశాలకు బహూకరించారు. స్కూల్ ఆవరణలో కార్యక్రమాలు జరిగేటప్పుడు విద్యార్థులు కింద కూర్చోవడాన్ని గమనించి, కార్పేట్లను బహుకరించినట్లు తెలిపారు. 2024 ఆగస్టు 15న విద్యార్థులకు కోక బిక్షం విద్యార్థులు భోజనం చేయడానికి రూ.5000 విలువగల 140 ప్లేట్లు బహుకరించారు. కార్పెట్లు అందజేసిన కోకభిక్షం కు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తీపిరెడ్డి గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, పాఠశాల విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## మీ మంత్రులు మీరు కలిసి ఇనో(ఇనో ) ప్యాకెట్లు కలుపుకొని తాగి కడుపు మంట తగ్గించుకోండి



మోత్కూరు, మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): మీరు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే గ్రామసభల్లో ప్రజలు మిమ్ములను బట్టలిప్పి తరిమి కొడతారని, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకూబ్ రెడ్డి అన్నారు. శుక్రవారం భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామిల్ మాట్లాడిన మాటలపై యాకుబ్ రెడ్డి స్పందించారు. శనివారం మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు, మీరు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో గ్రామ సభలలో మీ కాంగ్రెస్ నాయకులను తరిమికొడుతున్నారని అన్నారు. ముందుగా మీరు చేసిన అభివృద్ధి ఎక్కడో తెలపలన్నారు. మాకు ఇనో ప్యాకెట్లు ఇవ్వడంకాదు. మీరంటే కడుపుమంటగా ఉన్న మీ మంత్రులకు ఇవ్వండని, హితవు పలికారు. మమ్ములను బట్టలిప్పికొట్టడంకాదు. గ్రామసభల్లో మిమ్ములను బట్టలిప్పి కొట్టె పోగ్రామ్ ప్రజలు స్టాట్ చేశారన్నారు. మీరిచ్చిన హామీలు అమలుచేయమని ప్రజలు తిరగబడి ప్రశ్నిస్తుంటే, ఏమి అర్థంగాక అయోమయంలో కాంగ్రెస్ నాయకులు పిచ్చిమాటలు మాట్లాడుతున్నారని ఎద్దేవ చేశారు. మీకు తెలంగాణ ప్రజలపై ప్రేమuంటే, రైతుభరోసా ఎకరానికి రూ.7500, కళ్యాణలక్ష్మి పథకంలో తులం బంగారం, ఆడపడుచులకు ప్రతి నెల రూ .2500, మా అవ్వాలకు, తాతలకు రూ.4000, పూర్తిగా రెండులక్షల రుణమాఫీ చేసిన తరువాత మీ ఇనో ప్యాకెట్లు మాకు పంపండని అన్నారు. అడరాక పాతగజ్జెలు అన్నట్లు ఎవడికి వారే యమునతిరే అన్నట్టు ప్రజలను పట్టించుకోకుండా పాలన చేస్తూన్న మీరు, బి ఆర్ ఎస్ నాయకులపై విమర్శ చేయడం మానుకోవాలని హెచ్చరించారు.

## జిల్లా కలెక్టర్ పై పొంగిలేటి శ్రీనివాస్ వ్యాఖ్యలను ఖండించిన ఎడ్ల నరేష్




మోత్కూర్, మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ అడ్మినిస్ట్రేషన్ అనేది అధికారుల చేతిలో ఉండాలి కానీ రాజకీయ నాయకుల చేతిలో కాదని ఆయన మండిపడ్డారు అధికారులు ఏమైనా తప్పు చేస్తే వాళ్లపై చర్యలు తీసుకోవడానికి న్యాయస్థానాలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు జిల్లా అడ్మినిస్ట్రేషన్ బాధ్యులు చేపట్టడానికి వాళ్ళు ఎన్నో క్వాలిఫికేషన్స్ ఎదుర్కొని వచ్చారు వాళ్ళని అలా అనడనికి మీకు ఏ క్వాలిఫికేషన్ ఉందని ఆయన ప్రశ్నించారు అడ్మినిస్ట్రేషన్ ని రాజకీయం చేయాలని చూస్తే విద్యార్థుల రాజకీయ పార్టీ చూస్తూ ఊరుకోదు అడ్మినిస్ట్రేషన్ కాపాడడానికి విద్యార్థుల రాజకీయ పార్టీ ఉద్భవించిందని ఆయన గుర్తు చేశారు ఇకనుంచైనా అలాంటి వ్యాఖ్యలు మానుకొని ఆర్ గ్యారంటీ ల పైన దృష్టి ఉంచాలని ఆయన గుర్తు చేశారు అలాగే జిల్లా కలెక్టర్ గారికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్ మండల అధ్యక్షుడు మల్లెబోయిన మహేష్ అన్నెపు హరిబాబు జంపాల సాయి కోమటి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం కార్పొరేషన్ 30వ డివిజన్ లో మూడు కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభోత్సవం చేసిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి(శుభోదయం న్యూస్) రామగుండం కార్పొరేషన్ లో దాదాపు 3 కోట్లతో 30వ డివిజన్లో సీతానగర్ లో రోడ్డు,వాటర్ యూజీడి,వినాయక మండపం దగ్గర యూజుడి మరియు రోడ్డు, మల్లికార్జున్ నగర్ లో బ్రిడ్జి, అంబేద్కర్ నగర్లో అంబేద్కర్ భవన్ రెల్లి వాడలో యూజుడీ ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ఎవరు కూడా అధైర్య పడవద్దు ప్రజా పాలన ప్రభుత్వం మా ప్రభుత్వం ప్రతి ఒక్కరికి పథకాలు అందుతాయి. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నాలుగు పథకాలు రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డ్,అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని సదుద్దేశంతో గ్రామ సభలు పెట్టడం జరిగింది.ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులుఆందోళన చెందవద్దు. ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు మన ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు రేషన్ కార్డులో ఉన్న ప్రతి సభ్యుడిక 6 కిలోల సన్నబియ్యం ఇవ్వబోతున్నామన్నారు.అదేవిధంగా గత సంవత్సర కాలంలో 20 రోజులు ఉపాధి హామీ పని చేసిన భూమిలేని నిరుపేదలు అందరికీ సంవత్సరానికి 12 వేల రూపాయలు,ఇందిరమ్మ ఇల్లు,ఆత్మీయ భరోసా అలాగే మొదటి దశలో సొంత స్థలం కలిగి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు పథకం వర్తించేలా చేస్తామని ఈ కార్యక్రమాలన్నీ నిరంతరంగా జరుగుతాయి,ఈ జనవరి 26 కు కొంత మందికి మిగతా వారికి దశలవారీగా ఈ కార్యక్రమాలన్నీ అమలు చేయబోతున్నాం.300 కోట్ల రూపాయలనిధులతోరామగుండం నియోజకవర్గం లో సిసి రోడ్,డ్రైనేజీ,త్రాగునీరు,దర్గా కోసంఅనేక అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్. రామగుండంలో 1ఐ800 విద్యుత్ పవర్ ప్లాంట్ ను త్వరలో ప్రారంభించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా బండల బాబు ప్రాజెక్ట్ లోకి మీరు అందించి ఆ ప్రాంతం రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ అరుణశ్రీ, మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్,ఎమ్మెల్యే గారి సతీమణి మనాలి ఠాగూర్ స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు వివిధ విభగల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.



# టాటా ఏఐఎ లైఫ్ ఇన్సూరెన్స్ కరీంనగర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ




గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్)స్థానిక అడ్డగుంటపల్లి ఆర్యవైశ్య భవనం నుండి టాటా లైఫ్ ఇన్సూరెన్స్ కరీంనగర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో గోదావరిఖని పట్టణంలో ఇన్సూరెన్స్ అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది బ్రాంచ్ మేనేజర్ రామకృష్ణారెడ్డి సౌజన్యంతో సుమారు 100 మంది టాటా లైఫ్ ఇన్సూరెన్స్ లీడర్లు ఏజెంట్లు ఈ ర్యాలీలో అడ్డగుంటపల్లి ఆర్యవైశ్య భవనం నుండి ఈ ర్యాలీని జిల్లా ఆపోప అధ్యక్షులు కొమురవెల్లి సుధాకర్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వేణుశెట్టి నటరాజశేఖర్, చేతులమీదుగా జెండా




ఊపి ఈ అవగాహన ర్యాలీని ప్రారంభించారు అడ్డగుంటపల్లి కళ్యాణ్ నగర్ లక్ష్మీ నగర్ రీగల్ సుమార్ట్ మీదుగా ప్రధాన చౌరస్తా వరకు ఈ ర్యాలీ నిర్వహించడం జరిగింది చౌరస్తాలో ముఖ్యఅతిథిగా రామగుండం క్లబ్ అధ్యక్షులు బల్మూరి అమరేందర్రావు, ఐఎంఓ రామగుండం అధ్యక్షులు డాక్టర్ కేస శ్రీనివాస్, లైన్స్ క్లబ్ కోలేటి శ్రీనివాస్, మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు రాజేందర్, టెంట్ హౌస్ అధ్యక్షులు లింగమూర్తి, లతోపాటు ట్రాఫిక్ ఎస్ఐ హరిశేఖర్ పాల్గొనడం జరిగింది అలాగే ట్రాఫిక్ ఎస్ఐ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం జరిగింది కార్యక్రమంలో బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ వీరస్వామి, చంద్రశేఖర్, ఆదర్శ కుమార్, వర్మ, లీడర్ శాంతి, సృజన్, శ్రీకాంత్, రాజు, రామ్మూర్తి, విక్రమ్, అనిల్, చంద్ర ప్రకాష్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం కార్పొరేషన్ లో చివరి సర్వ సభ్య సమావేశం

### ఈ సమావేశంలో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ రామగుండం కార్పొరేషన్ నగర మేయర్ బంగి అనిల్ కుమార్




రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,(శుభోదయం న్యూస్) రామగుండం నియోజకవర్గంలోని రామగుండం కార్పొరేషన్ లో చివరి సర్వ సభ్య సమావేశం మేయర్ బంగి అనిల్ కుమార్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామగుండం కార్పొరేషన్ లో కార్పొరేట్ గా ప్రజలకు సేవ చేయనికి ఇన్ని రోజులుగా వీరందరికి అవకాశం రావడం జరిగింది , ఇప్పటి వరకు రామగుండం అభివృద్ధి కోసం వీరు అనేక సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. కార్పొరేటర్ల కు శుభాకాంక్షలు.మీరు ప్రజా జీవితంలో ఇంకా అనేక సంవత్సరాలుగా ప్రజలకు సేవ చేసే అవకాశం ఉండాలి. రామగుండం అభివృద్ధి నా బాధ్యత, రామగుండం నియోజకవర్గం అన్ని రంగాల్లో



అభివృద్ధి చెందే విధంగా మీ అందరిఅభిప్రాయలు తీసుకొని ముందుకు పోతానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రామగుండంలో మార్పు మొదలైందని రానున్న రోజుల్లో సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ ఎఫ్ సి ఎల్,మున్సిపల్ శాఖ,సహకారంతో రామగుండానికి పూర్వ వైభవం తీసుకువస్తామని ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం కౌన్సిల్ హాల్ లో నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ అధ్యక్షతన 16వ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తో పాటు ఇన్చార్జి కమిషనర్ జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, సింగరేణి, ఎన్టీపీసీ,ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారులు పాల్గొన్నారు. రేపటితో పదవీకాలం ముగియడంతో కొందరు కార్పొరేటర్లు గత స్మృతులను గుర్తుచేసుకొని కంటతడి పెట్టుకున్నారు. మిగతా కార్పొరేషన్ల మాదిరిగా కాకుండా రామగుండం కార్పొరేషన్ లో పూర్తిగా ఐదు సంవత్సరాల పాటు ఇలాంటి అవిశ్వాసం పెట్టకుండా పాలకవర్గాన్ని కొనసాగించిన కార్పొరేటర్లకు మేయర్ అనిల్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా తమ తమ డివిజన్ల లో పెండింగ్ లో ఉన్న పనులతో పూర్తిచేసేలా ఎమ్మెల్యే సహకరించాలని పలువురు కార్పొరేటర్లు రాజ్ ఠాకూర్ ను కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఎమ్మెల్యేగా తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, తనపై నమ్మకంతో ఘన విజయాన్ని అందించిన నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను చేరవేస్తూ, నగర అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

# గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో 15 వ. జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ




రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,(శుభోదయం న్యూస్) జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భావంగా ఎన్. ఎస్. ఎస్. మరియు ఎన్. సి. సి. పొలిటికల్ సైన్స్ విభాగం వారు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ వారితో సంయుక్తంగా కళాశాలలో ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. జై కిషన్ ఓఝా గారు అధ్యక్షత వహించారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నుండి బి. ఎల్. ఓ సూపర్వైసర్ సుమలత పాల్గొన్నారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ప్రజలకు ఓటు అనే అత్యంత విలువైన మరియు పదునైన ఆయుధం రాజ్యాంగ ప్రసాదించిందని చెప్పారు. దేశంలో 18 సంవత్సరాలు దాటిన పౌరులందరూ ఓటరుగా నమోదు చేసుకొని, ఎన్నికల సమయంలో




సక్రమంగా ఓటు ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులందరూ జాతీయ ఎలక్షన్ కమిషన్ వారు ద్వార జారీ చేయబడిన ఓటర్ హెల్ప్ లైన్ యాప్ నుండి ఓటు నమోదు, ఓటు బదిలీ, తదితర సేవలు పొందవచ్చన్నారు. కార్యక్రమం తదనంతరం ఎన్. ఎస్. ఎస్. వాలంటీర్లు, ఎన్. సీ. సీ. కాడేట్స్, మరియు ఇతర విద్యార్థులు తో పాటు అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది "ఓటరు ప్రతిజ్ఞ" చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్లు ఏ. సాంబశివ రావు, డా. డి. కిరణ్మయి, డా. ఎం. నరేష్, పొలిటికల్ సైన్స్ లెక్చరర్ డా. రామ కృష్ణ, సీనియర్ అధ్యపకులు పి. సవిత, డా. శారద, డా. శంకరయ్య, పి. శ్రీదేవి, డా. అజయ్ కుమార్, వి. ఆంజనేయులు, డా. సురేష్, డా. బి. నరేష్, డా. స్రవంతి, ఎస్. సమత, కె. అరుణ, డా. రవీందర్, పి. ఉషా రాణి, అద్యపకేతర సిబ్బంది కె. శ్రీనివాస్, శ్రీలత, సతీష్, జలజా, కలీం, షకూర్, అరవింద్, సాయి రామ కృష్ణ, శంకరయ్య, భాగ్యలక్ష్మి, కోటేశ్వరరావు, అరుణ, నాగమణి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ర్యాగ్ పిక్కర్స్ ను మునిసిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికులుగా గుర్తించి నెలకు 15వేల వేతనాలు ఇవ్వాలి ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి(శుభోదయం న్యూస్) : రామగుండం నగర పాలక సంస్థలో పారిశుద్ధ్య విభాగం అంటేనే మొదటి నుండి అన్నిట్లో ఒక ప్రత్యేకత ఉందని ఒక పట్టణం కాని ఒక నగరం కాని సుందరంగా కనపడాలంటే నిద్ర లేచినప్పటి నుండి మొదలు రోడ్లపైకి వచ్చి పని చేసే పారిశుధ్య కార్మికులు పడరాని కష్టాలు పడుతున్నారని చెప్పుకోలేని బాధతో ఇబ్బంది పడుతున్నారని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ పేర్కొన్నారు. పారిశుద్ధ్య విభాగంలో దాదాపు 120మందికి పైగ ర్యాగ్ పిక్కర్స్ 23 సంవత్సరాల నుండి పనిచేస్తూ ఇంటి ఇంటికి తిరిగి చెత్త సేకరిస్తే ఇంటికి కేవలం 40 రూపాయాలు ఇస్తే అంత కలిసి కేవలం నాలుగు వేల జీతం ఇస్తే ఎం సరిపోతుంది అని ప్రశ్నించారు.రోజుకు రోజు కు ఆకాశాన్ని అంటుతున్న నిత్యవసర సరుకులు ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాల్సింది పోయి ఉన్న జీతాలు కూడ సరిగా రాక వారికీ కుటుంబ పోషణ భారంగా మారిందని కావున వారికీ 15000 వేల జీతభత్యలు ఇవ్వాలని డిమాండ్ చేసారు.ఇకపోతే పరిశుద్ధ్య విభాగంలోని సూపర్ వైజార్ల మరియు వర్క్ ఇన్స్పెక్టర్ల జీతాలను కావల్సుకొని ఒక్కరిద్దరు అధికారులు అధికార పార్టీ నేత చెప్పాడంతో సంక్రాంతి పండగ కు కూడ జీతాలు ఇవ్వకుండా నిలిపివేయడంతో పండగ కూడా కుటుంబ సభ్యులతో చేసుకోలేని విధంగా అయిందని వారు ఆవేదన వ్యక్తం చేసారు.ఒకరిద్దరు అధికారులు నియంతల వ్యవహారిస్తూ క్రింది స్థాయి సిబ్బందిని అసలు మనుషుల లా కూడ చూడకుండా వ్యవహరించడం శోచనీయం అన్నారు.రామగుండం నగర పాలక సంస్థకు స్పెషల్ ఆఫీసర్ గా కలెక్టర్ గారు కొనసాగితే ప్రజలకు అన్ని రకాలుగా పనులు అవుతయని ప్రజల నమ్మకం అన్నారు.ఇప్పటికైనా అధికారుల తిరు మార్చుకొని సూపర్వైజర్లకు మరియు వర్క్ ఇన్స్పెక్టర్లకు పెండింగ్ జీతాలు ఇవ్వాలని మరియు ర్యాగ్ పిక్చర్స్ 15వేల జీతాలు అమలు చేయాలని దినేష్ డిమాండ్ చేసారు.

## లింగంపేట కట్టు కాలువ నిర్మాణ, సిసి రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్):- లింగంపేట మండల కేంద్రంలోని నేలమత్తడి కట్టు కాలువ నిర్మాణంతో రైతుల ఏళ్ల కల నెరవేరిందని ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు అన్నారు. శనివారం సాయంత్రం లింగంపేట మండల కేంద్రంలోని కట్టు కాలవ నిర్మాణ పనులను అదేవిధంగా సిసి రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. లింగంపేట రైతుల వరప్రదాయమైన కట్టు కాలువ పూర్తిగా మట్టితో కూడుక పోవడంతో సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పలుసార్లు ప్రజాప్రతినిధులకు అధికారుల దృష్టికి తీసుకువచ్చిన ఫలితం లేకుండా పోయింది. ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్రావు దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించి కట్టు కాలువ పునర్నిర్మాణానికి 49 లక్షల నిధులు మంజూరు చేశారు. నిధులతో పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. రానున్న ఖరీఫ్ సీజన్ నాటికి రైతులకు సాగునీరు అందించి తీరుతామన్నారు. చెరువులు, కుంటలు ఎప్పుడు నిండుకుండలా కళకళలాడాలన్నారు. ఎన్నో ఏళ్ల కల నెరవేరిందని రైతులు ఎమ్మెల్యే ముందు రైతులు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసమే పనిచేస్తుందన్నారు.

# 26, 27, 28, మూడు రోజుల పాటు తాజొద్దీన్ బాబా జన్మదిన వేడుకలు



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) హజరత్ తాజొద్దీన్ బాబా జన్మదిన వేడుకలు పురస్కరించుకొని గోదావరిఖని 46వ డివిజన్ కాకతీయ నగర్ లోని హజరత్ తాజొద్దీన్ బాబా దర్బార్ లో ఈనెల 26, 27, 28, మూడు రోజుల వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు దర్బార్ నిర్వాహకులు నారాదాసు సతీష్ రావు శనివారం ప్రకటనలో తెలిపారు. సోమవారం మధ్యాహ్నం 12:30 సందల్ గంధం ఊరేగింపుగా గోదావరిఖని ప్రధాన చౌరస్తా ఆటో స్టాండ్ నుండి ప్రారంభమై లక్ష్మీ నగర్, కళ్యాణ్ నగర్, ఉల్లిగడ్డల బజార్ మీదుగా ఊరేగింపు కొనసాగుతుందని అన్నారు. కులమతాలకతీతంగా జరిగే బాబా జన్మదిన వేడుకలకు భక్తులు వారి బంధువులు, స్నేహితులతో కలిసి పాల్గొనాలని కోరారు. మంగళవారం ఉదయం 8:30, దర్బారులో కూల్ పుణ్యవచనం కార్యక్రమం ఉంటుందని అన్నారు. భజనలు, ప్రార్ధనలు ఉంటాయని తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని నిర్వాహకులు సతీష్ రావు తెలిపారు.

## రోడ్డు భద్రతా నియమాలను పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలి: మంత్రి కొండా సురేఖ



వరంగల్, (శుభోదయం న్యూస్): రోడ్డు భద్రతా నియమాలను పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండ సురేఖ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా శనివారం వరంగల్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో వరంగల్ లోని పోచమ్మ మైదానం నుండి ఎం జి ఎం ఆసుపత్రి వరకు నిర్వహించిన రెండు



కిలోమీటర్ల ద్విచక్ర వాహన ర్యాలీ ను వరంగల్ పోలిసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝాతో కలసి మంత్రి ప్రారంభించారు. స్వయంగా మంత్రి కొండా సురేఖ ద్విచక్ర వాహనాన్ని నడిపారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధుల కు హెల్మెట్ లను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రోడ్డు భద్రతా నియమాలయాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రోడ్డు పై ప్రయాణించేటప్పుడు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పకుండా ధరించాలని, మద్యం సేవించి వాహనాలను నడపవద్దని, వాహనం నడిపే క్రమంలో సీట్ బెల్ట్ ధరించాలని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని తెలియజేశారు. ప్రమాదాలు ఎక్కువ శాతం ప్రజల నిర్లక్ష్యం తోనే జరుగుతాయని, వాటిని తగ్గించేందుకు ప్రతి వాహనదరుడు కృషిచేయాలని సూచించారు. ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్న వారు నిండు ప్రాణాలను కోల్పోతుండగా, వారి కుటుంబాలకు కూడా తీరని నష్టం కలుగుతున్నదని అన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, చిన్నచిన్న సరదాలకు పోయి నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడి తల్లిదండ్రులకు తీరని శోకం మిగిల్చవద్దని హితవు పలికారు. రోడ్డు దుర్ఘటనలలో అత్యధికంగా ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతూ ప్రాణాలు కోల్పోతున్నారని, ఎంతోమంది క్షతగాత్రులుగా మారుతున్నారని అన్నారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడిపితే దాదాపు 90 శాతం వరకు ప్రాణాపాయం బారి నుండి తమను తాము కాపాడుకునేందుకు ఆస్కారం ఉంటుందని సూచించారు. ప్రతిఒక్కరు హెల్మెట్ ధరించడాన్ని అలవాటుగా చేసుకోవాలని, దీనిని కనీస బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. ప్రమాదాల నియంత్రణ కోసం వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ, నిబంధనల మేరకు జరిమానాలు విధించడం వంటివి చేస్తున్నప్పటికీ, ఎవరికివారు ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించినప్పుడే ప్రమాదాలకు కళ్లెం వేయవచ్చని సూచించారు. హెల్మెట్ల వినియోగం అత్యావశ్యకం, సురక్షితం అనే విషయాన్ని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి సూచించారు. సిపి అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ జిల్లా పోలీసు, రవాణా వ్యవస్థ వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం జి ఎం సూపరింటెండెంట్ మురళి, నెహ్రూ యువ కేంద్ర అధికారి అన్వేష్, పోలీస్ శాఖ, సంబంధిత శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 28న ఎన్టిపిసి బంద్ ప్రజాభిప్రాయ సేకరణ ను అడ్డుకొని తీరుతాం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ స్పష్టికరణ



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,(శుభోదయం న్యూస్) ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి, భూ నిర్వాసితులకు సరైన న్యాయం విషయంలో ఎన్టిపిసి యాజమాన్యం స్పష్టత ఇవ్వాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరు కంటి చందర్ డిమాండ్ చేశారు. ఈ విషయంలో సరైన ప్రకటన చేయకుండా తెలంగాణ ఎన్టిపిసి ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి జరిపే ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈనెల 28న జరిగే పబ్లిక్ హియరింగ్ ను ముట్టడిస్తామని, అదే రోజు ఎన్టిపిసి బందుకు పిలిపిస్తున్నామని తెలిపారు. ఎన్టిపిసి నిర్మాణం కోసం పదివేల ఎకరాలను ఈ ప్రాంతానికి చెందిన 35 మంది రైతులు ధారా దత్తం చేశారని, భూములు ఇచ్చిన నిర్వాసితులకు ఉపాధి, పునరావాసం కల్పిస్తామని ఆనాడు ఎన్టిపిసి హామీ ఇచ్చిందన్నారు. అయితే ఎన్టిపిసి ఇచ్చిన హామీని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. దేశానికి వెలుగులు పంచుతుందని రైతులు తమ పంట పొలాలను త్యాగం చేస్తే వారి జీవితాలను ఎన్టిపిసి చీకటిమయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. మొదట 2600 మెగావాట్ల ప్రాజెక్టు నిర్మించిన ఎన్టిపిసి తర్వాత తెలంగాణ ప్రాజెక్టు మరో 1600 మెగావట్ల ప్రాజెక్టును నిర్మించింది అన్నారు. ఈ తెలంగాణ ప్రాజెక్టు విస్తరణలో భాగంగా మరో 800 మెగావాట్ల 3 యూనిట్లను నిర్మించడానికి సిద్ధమైందన్నారు. రెండో దశ కింద నిర్మించే 2400 మెగా అట్ల ప్రాజెక్టుకు సంబంధించి ఈ నెల 28న ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తోందని తెలిపారు. అయితే ప్రజాభిప్రాయ సేకరణ కంటే ముందే భూ నిర్వాసితులకు ఏం న్యాయం చేస్తారని, ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికి ప్రాంత ప్రజల సంక్షేమానికి ఏం చేస్తారో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రాజెక్టులలో ఎనిమిది వందల మందికి మించి పర్మినెంట్ ఉద్యోగులు లేరని, నాలుగైదు వేల మంది కాంట్రాక్టు కార్మికులే పని చేస్తున్నారని తెలిపారు. ఎన్ టి పి సి యాజమాన్యం తెలంగాణ ఎంపీపీ ప్రాజెక్టులో ఈ ప్రాంతంలోని భూ నివాసితులకు పర్మినెంట్ ఉద్యోగాలతో పాటు కాంట్రాక్టు ఉద్యోగాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే కాంట్రాక్టు కార్మికుల పిల్లలు స్థానికుల కోసం కేజీ టు పీజీ ఉచిత విద్యను అందించాలని అందుకు అనుగుణంగా విద్యాసంస్థలను నెలకొల్పాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని అన్నారు. స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగు ఉపాధి అవకాశాలు కల్పించాలని, సి ఎస్ ఆర్ నిధులు ఎక్కువ మొత్తంలో కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ విషయాలన్నిటిపై ఎన్టిపిసి యాజమాన్యం స్పష్టమైన ప్రకటన చేసిన తర్వాతనే ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించాలని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ స్పష్టం చేశారు. కాగా ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న టిఆర్ఎస్ నాయకులపై పోలీసులను ఉసిగల్పుతున్నారని, తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారని చందర్ ఆరోపించారు. విలేకరుల సమావేశంలో డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక రావు కార్పొరేటర్లు కుమ్మరి శ్రీనివాస్ కల్వచర్ల కృష్ణవేణి టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కుందనపల్లిలో ఎన్టీపీసీ సహకారంతో ఓరల్ క్యాన్సర్ వైద్య పరీక్ష క్యాంపు ప్రారంభోత్సవం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,(శుభోదయం న్యూస్) రామగుండం కుందనపల్లి గ్రామంలో ఎన్టీపీసీ సహకారంతో నిధుల ద్వారా ఓరల్ క్యాన్సర్ 6 వైద్య పరీక్ష క్యాంపు ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ఓరల్ క్యాన్సర్ వైద్య పరీక్ష క్యాంపు ఇక్కడ ఏర్పాటు చేసినందుకు గాను ముందుగా కృతజ్ఞతలు తెలిపారు. మీకు ముందుగానే ఎన్టీపీసీ సహకారం ఉన్నది కాబట్టి ఇంకా ఇక్కడ సింగరేణి సంస్థ ద్వారా మీకు ఇంకా ఏదైనా సహకారం అవసరం ఉంటే నన్ను కలువండి మీకు నేను అన్ని విధాలుగా సహకరిస్తా అని వారికి తెలియజేసారు. రామగుండం ప్రాంతంలో ఇది వారికే అనేక ఆరోగ్య కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. ఇక్కడ సింగరేణి సంస్థ ద్వారా మెడికల్ కాలేజీ నుండి ఈ ప్రాంత ప్రజల ఆరోగ్య భరోసా కలుపిస్తున్నాం ,



ప్రభుత్వం నుండి ఈ క్యాంపు కార్యాలయ నిర్వహులకు ఇంకా ఎలాంటి సహకారం కావాలన్న నేను ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటా అని ఎమ్మెల్యే గారు తెలిపారుఈ సందర్భంగా ఇక్కడ ఉన్నటువంటి ప్రజలకు, మీడియా మిత్రులకు కూడా రేపటి నుండి అమలు కాబోతున్న ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఈ నాలుగు పథకాల గురించి రామగుండం నియోజకవర్గంలో పారదర్శకంగా అమలు అవుతాయి అని పేర్కొన్నారుఎవ్వరు కూడాఆధార్యపడవద్దు అని , అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను , ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వనున్న అని తెలియజేసారు, ఈ నాలుగు పథకాలు అమలు లో మీ పెరు లేదు అని ఇంకా ఏదైనా కారణం తో మీరు మీ ధైర్యాన్ని కొలిపోవద్దు అని మీ ఇంటి బిడ్డగా , మీ అన్న గా , మీ తమ్ముడిగా ఈ రాజ్ ఠాగూర్ మీకు మాట ఇస్తున్నాడు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఈ పథకాలు అమలు చేసే బాధ్యత నాది అని ఎమ్మెల్యే తెలియజేసారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్ చందన్ కుమార్ సమంత గారు బై జోయ్ కుమార్ సిక్దర్ , సీనియర్ ఆఫీసర్ ఆశిష్ పాండే , డిజిఎం ప్రవీణ్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ సూర్యనారాయణ మరియు డాక్టర్ అలేఖ్య సంబంధిత అధికారులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

## సుధీ మరియు శ్రుతి 2025 స్పాన్సర్‌షిప్ కోసం బ్రోచర్‌ను విడుదల చేసిన సిబిఐటి కళాశాల




హైదరాబాద్, శుభోదయం న్యూస్ : ప్రతిష్టాత్మక చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (స్వయంప్రతిపత్తి) అత్యంత ప్రతిష్టాత్మకమైన వార్షిక టెక్నో-కల్చరల్ ఫెస్ట్ సుధీ మరియు శ్రుతి 2025 కోసం స్పాన్సర్‌షిప్ బ్రోచర్‌ను అధికారికంగా విడుదల చేశారు. ఈ డైనమిక్ ఈవెంట్, 4-8 మార్చి 2025 మధ్య జరుగుతుంది, సాంకేతిక నైపుణ్యం మరియు సాంస్కృతిక చైతన్యం యొక్క అసాధారణమైన సమ్మేళనాన్ని మనము చూడవచ్చు. విద్యార్థులకు వారి ప్రతిభ, ఆవిష్కరణ మరియు సృజనాత్మకతను ప్రదర్శించడానికి ఒక వేదికను అందిస్తుంది. మన దేశంలో ఇది ఒక ప్రీమియర్ ఫెస్ట్‌లలో ఒకటిగా గుర్తింపు పొందింది, సుధీ (టెక్నికల్ ఫెస్ట్) మరియు శృతి (సాంస్కృతిక ఉత్సవం) దేశవ్యాప్తంగా పాల్గొనేవారిని మరియు ప్రేక్షకులను ఎంతో ఆకర్షిస్తుంది. స్పాన్సర్‌షిప్ బ్రోచర్ ఈ గ్రాండ్ ఈవెంట్‌లో సహకరించడానికి మరియు దృశ్యమానతను పొందడానికి స్పాన్సర్‌లకు అందుబాటులో ఉన్న ఉత్తేజకరమైన అవకాశాలను వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సి వి నరసింహులు గారు మాట్లాడుతూ ఈ ఫెస్ట్‌ను విజయవంతం చేయడంలో కార్పొరేట్ భాగస్వామ్యం యొక్క ప్రాముఖ్యతను గురుంచి వివరించారు. "సుధీ మరియు శృతి కేవలం వేడుకలె కాదుబీ అవి అకాడెమియా మరియు పరిశ్రమల మధ్య వంతెనలు. స్పాన్సర్‌లు ప్రకాశవంతమైన యువకులతో కనెక్ట్ అవ్వడానికి మరియు విభిన్న మరియు ఉత్సాహభరితమైన ప్రేక్షకుల మధ్య తమ బ్రాండ్‌ను స్థాపించడానికి ప్రత్యేకమైన అవకాశాన్ని కలిగి ఉన్నారని తెలిపారు ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఎం. సుశాంత్ బాబు మాట్లాడుతూ సుధీ మరియు శ్రుతి 2025లో స్పాన్సర్ చేయడం వల్ల విద్యార్థులు, నిపుణులు, సందర్శకులు పెద్దఎత్తున కంపెనీ మరియు వారి ఉత్పత్తులు గురుంచి తెలుస్తుందిని తెలిపారు . ఈ ప్రాంతంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన ఫెస్ట్‌లలో బ్రాండ్‌ను ప్రదర్శించటం ధ్వారా భవిష్యత్తులో ఆవిష్కర్తలు, మరియు సృష్టికర్తలు తో మాట్లాడే అవకాశం వుంటుందిని తెలిపారు. స్పాన్సర్‌షిప్ బ్రోచర్‌లో వివిధ స్పాన్సర్‌షిప్ కేటగిరీలు, బ్రాండింగ్ అవకాశాలు మరియు సహకారులకు ప్రయోజనాలు ఉన్నాయి. బ్రోషర్ విడుదల గొప్ప మరియు ప్రభావవంతమైన సంఘటన వైపు ఉత్తేజకరమైన ప్రయాణానికి నాంది పలికింది. సుధీ మరియు శ్రుతి 2025ని విజయాన్ని సాధించడంలో చేతులు కలపవలసిందిగా ఆర్గనైజింగ్ కమిటీ సంస్థలను ఆహ్వానిస్తోంది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఎన్ వి శ్రీనివాసులు, డా.డి.ఎల్. శ్రీనివాస్ రెడ్డి, ప్రొఫెసర్ బి. లింగారెడ్డి, ప్రొఫెసర్ ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ టి పూర్ణ చంద్రిక, ప్రొఫెసర్ వై. రమాదేవి, ప్రొఫెసర్ జి సురేష్ బాబు, డాక్టర్ ఎన్ ఎల్ ఎన్ రెడ్డి, ప్రొఫెసర్ పివి రవీంద్రారెడ్డి మరియు డాక్టర్ జివన్ ఆర్. ప్రసాద్ విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మన ఓటు..ప్రజాస్వామ్య హక్కు



పాపన్నపేట, మండల రిపోర్టర్ రవి (శుభోదయం న్యూస్) :ప్రతి ఓటరు తమ ఓటు హక్కుని వినియోగించు కోవాలని పాపన్నపేట తహసీల్దార్ సతీష్ కుమార్ అన్నారు. జనవరి 25 జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా శనివారం పాపన్నపేటలో ర్యాలీ చేపట్టారు. ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. భారత ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా ఏఎస్ఐ సంగన్న,ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నర్సింలు,ఉపాధ్యాయులు శ్రీనివాస్,విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## డక్కీలి తాసిల్దార్ కార్యాలయం నుండి 15 నేషనల్ ఓటర్స్ డే ర్యాలీ



వెంకటగిరి, నియోజకవర్గం ఇంచార్జ్ - వీసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): భారతదేశ పౌరులయమైన మనం ప్రజాస్వామ్యం పై విశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను స్వేచ్ఛయుత నిష్పాక్ష పాత ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని మతం జాతి కులం వర్గం భాష లేదా ఎటువంటి ఒత్తిడి లకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేయాలని కోరుకుంటున్నాను అని ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఒక బలమైన ఆయుధమని ఓటు వేయటం మరిచినట్లయితే నిన్ను నువ్వు మరిచినట్లే అని ఓటు అమ్ముకున్న వాడు కూర్చున్న కొమ్మని నరుక్కున్నట్టే 18 సంవత్సరాలు నిండిన ప్రతి భారతీయుడు ఓటు హక్కు పొందాలని విక్రమార్కుడిలా ఓటు వేసి అక్రమాలు తాట తీయాలని ఓటు లేని మనిషి రక్షణ లేని మనిషి ఒక్కటేనని ఓటు హక్కు మనకు రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని ఓటు అమ్ముకోవద్దు కొనుక్కోవద్దు మార్పు కోరుకుంటే సరిపోదు నువ్వు వెళ్లి ఓటు వేసి ఆ మార్పును చూడాలని ప్రజాస్వామ్యంలో అతిపెద్ద పండుగ జాతీయ ఓట దినోత్సవం అని ప్రతి ఒక్కరు ఓటు నిజాయితీగా వేయాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డక్కిలి మండలం తాసిల్దార్ ఎం శ్రీనివాసులు సబ్ ఇన్స్పెక్టర్ శివ శంకర్ గౌడ్ ఎంఈఓ వెంకటేశ్వర్లు అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ వెంకటయ్య ఐసిడిఎస్ సూపర్వైజర్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రియాంక డిప్యూటీ తాసిల్దార్ ప్రసన్న రాణి సీనియర్ అసిస్టెంట్ సుధీర్ బాబు జూనియర్ అసిస్టెంట్ నరసింహులు మరియు వీఆర్వోలు విలేజ్ సర్వేర్లు గ్రామ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు చట్టాల గురించి తెలుసుకోవాలి... పత్తికొండ జడ్జి ఏవీఎస్ శ్రీవల్లి ...



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్) : మహిళలకు ప్రత్యేక చట్టాలు ఉన్నాయని, వాటిని తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలని పత్తికొండ జూనియర్ సివిల్ ఇంచార్జి జడ్జి ఏవీఎస్ శ్రీవల్లి తెలిపారు. శనివారం తుగ్గలి లో ఎంపీడీవో సమావేశ భవనంలో పత్తికొండ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విధాన్ సే సమాధాన్ మహిళ న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ప్యానల్ అడ్వకేట్ సురాజ్ నబి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి పత్తికొండ జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జి ఏవీఎస్ శ్రీవల్లి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్జి ఏవీఎస్ శ్రీవల్లి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళల్లో మార్పు రావాలని, ముఖ్యంగా మహిళలు ఆరోగ్యం గురించి శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే వివాహాలు చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంత మహిళలు బాగా చదువుకుని తమ కాళ్ళమీద తాము నిలబడాలని తెలిపారు. భారత రాజ్యాంగం మహిళలకు ప్రత్యేక చట్టాలు తీసుకువచ్చిందని సూచించారు. అన్యాయం జరిగినప్పుడు మహిళలు వెంటనే పోలీస్ స్టేషన్ ఆశ్రయించాలని, అక్కడ న్యాయం జరగకపోతే స్థానిక కోర్టులో మండల న్యాయ సేవాధికార సంస్థ లో అధికారులను సంప్రదించాలని తెలిపారు. డబ్బులు పెట్టి అడ్వకేట్లను పెట్టుకోలేని సమక్షంలో ఒక తెల్ల పేపర్ మీద రాసి ఇస్తే మండల న్యాయ సేవాధికారి సంస్థ



ద్వారా ఉచితంగా న్యాయం పొందవచ్చని సూచించారు. అలాగే తహసిల్దార్ రమాదేవి, ఎంపీడీవో విశ్వ మోహన్, సీనియర్ న్యాయవాది కాశీ విశ్వనాథ్, ఎస్సై కృష్ణమూర్తి, సిడిపిఓ లలిత లు మాట్లాడారు. తదనంతరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నుండి వచ్చిన కిట్లను మహిళలకు అందించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది నాగరాజు, వెలుగు ఏపీఎం రాధాకృష్ణ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సుమిత్రమ్మ, అంబిక, నాగేశ్వరమ్మ, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది రాఘవేంద్ర, ప్రసాద్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నంపల్లిలో ఘనంగా జరిగిన శవాసప్ప తాత స్వామి ఉరుసు...



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండలం పరిధిలోని చెన్నంపల్లి గ్రామం లో శనివారము శవసప్ప తాత స్వామి ఉరుసు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. చెన్నంపల్లి గ్రామ సమీపంలోనే ఎంతో చరిత్ర గల కోట వద్ద కొన్ని సంవత్సరాల నుండి శవసప్ప తాత ఉరుసు ను భక్తులు నిర్వహిస్తూ ఉన్నారు. ఈ సందర్భంగా శనివారం సాయంత్రం వేలాదిమంది భక్తులు శవసప్ప తాత స్వామి దర్గాను దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. అలాగే భక్తులు దర్గా ఆవరణంలో కందూరు చేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, మాజీ జెడ్పి కోఆప్షన్ సభ్యులు నబి రసూల్, మాజీ ఎంపీపీ కొమ్ము వెంకటేష్, సర్పంచ్ సలహాదారుడు వెంకటపతి, నీటి సంఘం అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, స్థానిక టిడిపి నాయకులు మా భాష, రాజేంద్ర గౌడ్, అక్బర్ బాషా,



రామయ్య ,కోటేష్ గౌడు, వైఎస్ఆర్సిపి నాయకులు వెంకటరామిరెడ్డి, రాళ్ల కుట్టించే సుంకన్న, రంజాన్, అలాగే ఏపీఎస్పీ ఎస్సై ఆలీ భాష, గ్రామ ప్రజలు తదితరులు దర్గాను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దర్గా నిర్వాహకుడు హుస్సేన్ పీరా భక్తులకు కావలసిన మౌలిక వసతులను ఏర్పాటు చేశారు.

# బోగోలులో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం




బిట్రగుంట:(శుభోదయం న్యూస్ ): బోగోలు మండలతాసిల్దార్ కార్యాలయంలో శనివారం జాతీయఓటర్లదినోత్సవంకార్యక్రమాన్నితాసిల్దార్ మలిశెట్టి సురేష్ బాబుఆధ్వర్యంలోఘనంగానిర్వహించారు.



ఈసందర్భంగా పలువురుసీనియర్ ఓటర్లనుసన్మానించడంతోపాటు,విద్యార్థులతో కలిసిర్యాలీనిర్వహించారు. ఓటుహక్కుప్రాధాన్యతనువివరిస్తూ ప్రతిజ్ఞచేశారు. 18సంవత్సరాలునిండినపౌరులందరూ తప్పనిసరిగా ఓటునమోదుచేయించుకోవాలన్నారు. పైకార్యక్రమంలోమండల తెలుగుదేశం నాయకులుమాలే పాటినాగేశ్వరరావు,లేళ్లపల్లి సుధీర్ బాబు,పలువురునాయకులు,కార్యాలయసిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు చట్టాలపై అవగాహన అవసరం న్యాయమూర్తి వాణి...



బిట్రగుంట:(శుభోదయం న్యూస్ ): బోగోలు మండల కేంద్రంలోని స్త్రీశక్తిభవనం సమావేశమందిరంలోశనివారం "విధాన్ సేసమాధాన్" కార్యక్రమంలోభాగంగామండలంలోనిమహిళలకు న్యాయవిజ్ఞాన సదస్సునునిర్వహించడంజరిగింది. ఈసందర్భంగాజిల్లాలీగల్ సెల్ అథారిటీకార్యదర్శి, న్యాయమూర్తి కె.వాణిమాట్లాడుతూ, మహిళలు చట్టాలపైపూర్తిస్థాయిఅవగాహనకలిగిఉండాలనేఉద్దేశంతో సుప్రీంకోర్టు ఆదేశాలమేరకు జాతీయమహిళాకమిషన్, జాతీయన్యాయ సేవాధికారసంస్థలఆధ్వర్యంలో



మండలన్యాయసేవాధికారసంస్థఆద్వర్యంలోఉచితన్యాయసేవలపై అవగాహనకలిగిస్తున్నామన్నారు. పైకార్యక్రమంలోసీనియర్ సివిల్ జడ్జిఎం.శోభ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిఇ.సుధాకర్,అడిషనల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జి.విక్రమసింహ, స్పెషల్ మేజిస్ట్రేట్ పరశురాం, మండలపరిషత్ అభివృద్ధిఅధికారిసుబ్రహ్మణ్యం, లోక్ అథాలత్ సభ్యుడుమాలకొండరెడ్డి, సీనియర్ న్యాయవాది కెనడి, బిట్రగుంట సబ్ ఇన్స్పెక్టర్ భోజ్యానాయక్ పలువురున్యాయవాదులు సచివాలయమహిళాసిబ్బంది, పొదుపుమహిళలుతదితరులు పాల్గొన్నారు.

# ముంపు సమస్యకు చరమగీతం పాడేలా నిధులు మంజూరు చేయండి..

### పార్కుల అభివృద్ధికి నిధులు కేటాయించండి..

### సత్తెనపల్లి- నరసరావుపేట రహదారి విస్తరణకు నిధులు మంజూరు చేయండి..



(శుభోదయం న్యూస్ ):రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణని కోరిన మాజీ మంత్రి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ. శనివారం విజయవాడలో మంత్రి నారాయణ గారిని మాజీమంత్రిశాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ కలిశారు. సత్తెనపల్లి పట్టణాన్ని దీర్ఘకాలంగా వేధిస్తున్న ముంపు సమస్య ను శాశ్వతంగా పరిష్కరించేలా నాలుగు కిలోమీటర్ల మేరకు వరద నీటి కాలువల నిర్మాణానికి 22 కోట్లు మంజూరు చేయాలని మంత్రి నారాయణ గారిని కన్నా లక్ష్మీనారాయణ కోరారు. రఘురాం నగర్, నరసరావుపేట రోడ్డు ప్రాంతాల్లో నూతనంగా రెండు పార్కులను అభివృద్ధి చేసేందుకు కోటిన్నర నిధులు మంజూరు చేయాలని కోరారు. రాజధాని ప్రాంతంలో కీలకమైన సత్తెనపల్లి- నరసరావుపేట రోడ్డు ను నాలుగు పలకల రహదారిగా విస్తరించేందుకు ఆరున్నర కోట్లు కేటాయించాలని మంత్రిని కోరారు.సత్తెనపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఈ పనులు దోహదం చేస్తాయని మంత్రిగారి దృష్టికి కన్నా గారు తీసుకెళ్లారు. ఆయా అభివృద్ధి పనులకు నిధులు కేటాయించేందుకు కృషి చేస్తామని మంత్రి నారాయణగారు సానుకూలంగా స్పందించారు.

# దేశ భవిష్యత్తును నిర్దేశించే అస్త్రం 'ఓటు' : ఆర్ ఐ రామకృష్ణ




రెంటచింతల, మండల రిపోర్టర్ - పల్బూరి శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : ఎన్నికల్లో ఓటర్ల భాగస్వామ్యాన్ని పెంచేందుకు భారత ఎన్నికల సంఘం జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తూ వస్తోంది. 'ఓటు లాంటిది ఇంకొకటి లేదు.. నేను కచ్చితంగా ఓటు వేస్తాను'అనే నినాదంతో ఈ ఏడాది 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తోంది. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మండల కేంద్రమైన రెంటచింతలలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక నాయకులు, రెవెన్యూ సిబ్బంది, వివిధ శాఖల బి ఎల్ వోల ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో ఓటు పై అవగాహన కల్పించారు. ర్యాలీలో ఆర్ ఐ పల్లా రామకృష్ణ మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రలోభాలకు గురికాకుండా ప్రతీ ఓటరు ఓటు హక్కు వినియోగించుకుంటే దేశ భవిష్యత్తును నిర్దేశించే అస్త్రం అవుతుందన్నారు. యువత ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించడమే కాకుండా ఓటు హక్కు ప్రాథమిక హక్కు అనే విషయంపై దృష్టిసారించేలా జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్ లో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. కాగా ఉత్తమ బిఎల్వోలుగా ఎంపికైన చినరాయుడు, అనూష, అబ్రహం, విమల, హరిలకు ఆర్ ఐ రామకృష్ణ ప్రశంసా పత్రాలు ఈ సందర్భంగా వారికి అందజేశారు. కార్యక్రమంలో డీటీ బ్రహ్మయ్య, సీనియర్ అసిస్టెంట్ నాసరయ్య, పలువురు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పదోన్నతి పై రెంటచింతల తహసీల్దారుగా అర్జున్ నాయక్



రెంటచింతల, మండల రిపోర్టర్ - పల్బూరి శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : బొల్లాపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ గా విధులు నిర్వర్తిస్తున్న ఎం అర్జున్ నాయక్ ను పదోన్నతి పై రెంటచింతల మండలం తహసీల్దారుగా నియమిస్తూ పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఉత్తర్వులు జారీ చేశారు. గతేడాది అక్టోబర్ నుంచి ఇక్కడ తహసీల్దార్ పోస్టు ఖాళీగా ఉంచడం పై స్థానిక నేతలు, ఎమ్మార్పీఎస్ నాయకుడు గడిపర్తి శ్రీనివాసరావు పలుమార్లు ఉన్నతాధికారులకు వినతిపత్రం అందజేశారు. ఎట్టకేలకు పర్మినెంట్ తహసీల్దార్ నియామకం ఉత్తర్వులు జారీ కావడం పై పలువురు హర్షం వెలిబుచ్చారు. కాగా నూతన తహసీల్దార్ వచ్చే సోమవారం బాధ్యతలు చేపట్టన్నారని సమాచారం.

# ఇద్దరికీ హెల్మెట్ ఉండాల్సిందే- రోడ్డుపైనే చలాన్లు వసూలు- బండి సీజ్ ఏపీ పోలీసులకు హైకోర్టు ఆదేశం



విజయవాడ:(శుభోదయం న్యూస్ ):ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. హెల్మెట్ లేకుండా డ్రైవ్ చేసి జూన్ నుంచి సెప్టెంబరు వరకు 667 మంది ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఈ విషయంపై హైకోర్టు సీరియస్ అయింది. మోటార్ వాహనాల చట్టం అమలు చేయడంలో వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించింది. సిసి కెమెరాలు చూసి చర్యలు తీసుకునే విధానం తగ్గించి నేరుగా రోడ్లపైనే పోలీసులు నిలబడి చలాన్లు వసూలు చేయాలని సూచించింది. హెల్మెట్ ధరించడం తప్పనిసరి చేయాలంటూ తాము ఇచ్చిన ఆదేశాలను పోలీసులు ఎందుకు లైట్ తీసుకుంటున్నారని హైకోర్టు ప్రశ్నించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సంగ్ ఠాకూర్ నేతృత్వంలోని ధర్మాసనం పోలీసులు కఠినంగా వ్యవహరించాలని ఆదేశించింది. పోలీసులు నేరుగా రోడ్లపై ఉంటే నేరాల సంఖ్య కూడా తగ్గుతుందని అభిప్రాయపడింది. అక్కడే హెల్మెట్ ఉందా లేదా చూసి రికార్డుల తనిఖీ అన్ని జరిగిపోతాయన్నారు.రాష్ట్రంలో 99 శాతం మంది హెల్మెట్ లేకుండానే వాహనాలు నడుపుతున్నారని ఇది ఎంత మాత్రం క్షేమం కాదని హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. వాహనాలు నడిపే వ్యక్తి కాకుండా వెనుకున కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాలని కోర్టు ఆదేశించింది. అలాంటి చేయని వారిపై మోటార్ వెహికిల్ చట్టం ప్రకారం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించింది.కొందరు సంవత్సరాలుగా చలాన్లు కట్టలేదని వారిపై సెక్షన్ 167, సెక్షన్ 206 ప్రకారం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. వారి వాహనాలను సీజ్ చేసి లైసెన్స్ రద్దు చేయాలని ఆదేశించింది. ఒక్క హెల్మెట్ విషయమే కాకుండా ఆటోల్లో కూడా పరిమితికి మించి జనాలను ఎక్కిస్తున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని మండిపడింది కోర్టు. ఇలాంటి చట్ట విరుద్ధమైన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించింది. ప్రచార మాధ్యమాల్లో యాడ్లు, సైన్‌బోర్డుల ద్వారా విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పింది. చలాన్లు ఎలా వేస్తున్నారు? ఎలా వసూలు చేస్తున్నారు? చట్టం కఠినంగా అమలు చేయడానికి తీసుకున్న చర్యలేంటి? రోడ్లపై తనిఖీలకు ఏర్పాటు చేసిన టీంలు ఎన్ని? అన్ని వివరాలతో అఫిడవిట్ వేయాలని పోలీసులను ఆదేశించింది. అనంతరం విచారరణ మూడు వారాలు వాయిదా వేసింది.

# గంగమ్మ తల్లి దేవస్థానానికి దారపనేని సౌజన్యంతో 200 లు కట్టలు సిమెంటు విరాళం ఇచ్చిన బోయళ్ళ



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని నక్కలగండి ప్రాజెక్టు దగ్గర నిర్మిస్తున్న గంగమ్మ తల్లి దేవస్థానానికి కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపునేని చంద్రశేఖర్ సౌజన్యంతో సిఎస్ పురం మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బోయిళ్ళ నారాయణరెడ్డి దేవస్థానానికి 200 బస్తాలు సిమెంటును విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా దేవస్థానం నిర్వాహకులు మానం వెంగళరావు బోయిళ్ళ నారాయణరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తూర్పు కోడిగుడ్లపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు చెనికల చిన మాల కొండయ్య(బొజ్జయ్య), దారపనేని రాజేంద్రప్రసాద్, నరసింహనాయుడు, మానం వెంగళరావు పాల్గొన్నారు.

# బలసాని వారి పెళ్లి సందడి లో పాల్గొన్న ఇంచార్జి దద్దాల



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాదరావు (శుభోదయం న్యూస్): హనుమంతునిపాడు మండలం దాసరిపల్లి పంచాయతీకి చెందిన బలసాని ఏసేబు(లేట్), రూతమ్మ గార్ల తృతీయ కుమారుడు బలసాని శేఖర్,స్వాతి ల పెండ్లిసందడి వేడుకలో పాల్గోని నూతన వధూవరులను ఆశీర్వదించి కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల



నారాయణ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీ రుద్రపాటి శోభ రాజు,సీనియర్ నాయకులు గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి,శ్యామల సాంబిరెడ్డి,దేవిరెడ్డి వెంకటస్వామి రెడ్డి, ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి,బద్దెల లక్షణరెడ్డి, బద్దెల గోపాల్ రెడ్డి,సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పల్నాటి భాస్కర్ రెడ్డి,పోలిచర్ల ఇరిమయ్య, వేసుపోగు గురవయ్య,ఇటిక రమేష్,బలసాని యాకోబు,బలసాని రాజేష్,బలసాని కిషోర్,మల్లెల వెలుగొండయ్య,కేతబోయిన వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు..

# రక్తదానం చేయండి ప్రాణాలు కాపాడండి. స్నేహ హస్తం సుధీర్



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు సుధీర్ బాబుకోరారు. స్థానిక ప్రవేట్ వైద్యశాలలో ప్రమాదం జరిగిన ఇరువురు వ్యక్తులకు స్నేహ హస్తం ఆధ్వర్యంలో దాతల హరి నారాయణ మరియు మహేంద్ర రక్తదానం చేశారు. యువతీ యువకులు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఈ సందర్భంగా సుధీర్ బాబు కోరారు . రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారు, ఇతర అత్యవసర సమయాల్లో రక్తం అందక ఎంతోమంది మృతి చెందుతున్నారని, 18 సంవత్సరాలు నిండిన యువత రక్తదానంపై ఆపోహలు వీడి ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని, రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యక రమైన జీవనం సాగించవచ్చునని అలాగే అన్నిటికంటే



ముఖ్యంగా రక్తం అందించి ఒక నిండు ప్రాణం కాపాడటానికి ప్రత్యక్షంగా,పరోక్షంగా ప్రాణదాతలు కావాలని, ప్రతిరోజు ఎంతోమంది క్షతగాత్రులు, గర్భిణీలు, రక్తహీనత ఉన్నవాళ్లు తల సేమియా పిల్లలు రక్తం కోసం ఎదురుచూస్తూ ఉండటాన్ని మనం గమనిస్తూనే ఉన్నాము అందులో స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ భాగస్వామ్యం తో ప్రతిరోజు ఎక్కడో ఒకచోట ట్రస్టు సభ్యులు రక్తదానం చేయడం జరుగుతుందని రక్తదానం చేసిన ప్రతి స్నేహ హస్తం కుటుంబ సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ ఈరోజు ప్రమాదం జరిగి కాలు చెయ్యి ఆపరేషన్ల నిమిత్తం సకాలంలో రక్తమందించి ప్రాణాలు కాపాడిన హరి నారాయణ మరియు మహేంద్ర లకు ప్రత్యేక ధన్యవాదాలు ఈ సందర్భంగా తెలిపారు.

# దొరువు పరిసర ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం - మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాదరావు (శుభోదయం న్యూస్): కనిగిరి పట్టణ ప్రజలు సేద తీరటానికి, భక్తులు శివాలయం దేవస్థాన దర్శనానికి వెళ్లడానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా దొరువు ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ అధికారులతో కలిసి దొరువు ప్రాంతాన్ని పరిశీలించారు . గతంలో రూ.26 లక్షలతో నిర్మించిన సిమెంటు రోడ్డు ఇరువైపులా ఫెన్సింగ్ వైర్ తో ఏర్పాటు చేసి పట్టణ ప్రజలు, మహిళలు, భక్తులు వెళ్లేందుకు రక్షణ ఇనుప కంచెను ఏర్పాటు చేస్తున్నామన్నారు. శివాలయం కెళ్ళే మార్గ మధ్యలో మరమ్మతులకు గురైన మూడు ఇనుప విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసి విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో దొరువు పరిసరాలు ప్రాంతాలు అభివృద్ధి చేయడంతో పాటు శివాలయం భక్తులకు అనేక సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గోనుగుంట్ల మల్లికార్జున. ఏఈ కోటేశ్వరావు.సంటేషన్ ప్రసాద్ రెడ్డి. అరునోధర్ పాల్గొన్నారు.

# గీతం డిజిటల్ స్కూల్‌లో డ్రోన్, ఖగోళ శాస్త్రం, ఉపగ్రహ రాకెట్ సాంకేతికతపై వర్క్‌షాప్




సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్):- సింగరాయకొండ మూలగుంటపాడు గీతం డిజిటల్ స్కూల్ లో డ్రోన్, ఖగోళ శాస్త్రం, ఉపగ్రహ మరియు రాకెట్ సాంకేతికత పై రెండు రోజుల ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించనున్నారు. ఈ వర్క్‌షాప్ జనవరి 25, 26 తేదీలలో గీతం డిజిటల్ స్కూల్ ప్రాంగణంలో ప్రారంభం అయింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సింగరాయకొండ ఎంఈఓ అయిన శ్రీనివాసరావు మరియు ఐఐటీ కాన్పూర్ ప్రాజెక్ట్ ఇంజినీర్ ( ఏడిహెచ్‌ఓసి ) ఇషాంత్ దూబే మరియు హెల్త్ కోచ్ సూరజ్ అతిథిగా హాజరై విద్యార్థులకు మార్గదర్శనం చేయనున్నారు.ఈ వర్క్‌షాప్‌లో అంతరిక్ష అన్వేషణ, ఉపగ్రహాల నిర్మాణం, రాకెట్ టెక్నాలజీ, డ్రోన్ టెక్నాలజీ తదితర అంశాలపై విద్యార్థులకు ప్రాక్టికల్ అవగాహన కల్పించనున్నారు. విద్యార్థులు సైన్స్ %ಐ% టెక్నాలజీ రంగంలో పరిశోధనలు చేయడానికి, భవిష్యత్‌లో కొత్త ఆవిష్కరణల దిశగా అడుగులు వేయడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని గీతంశ్రీ లక్ష్మణ్ తెలిపారు.ఈ కార్యక్రమాన్ని సిన్స్‌మే ఫౌండేషన్ మరియు అంతరిక్ష ఇండియా సంయుక్తంగా నిర్వహించనుండగా, స్కూల్ యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు.



# రాజ్యసభ సభ్యులు వై వి సుబ్బారెడ్డిని కలిసిన ముల్లంగి రవీంద్రారెడ్డి

కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్ ): రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి గారిని హైదరాబాదులోని వారి నివాసంలోవారిని మర్యాదపూర్వకంగా ప్రకాశం జిల్లా యూత్ జాయింట్ సెక్రెటరీ ముల్లంగి రవీంద్రారెడ్డి కలిశారు. ప్రకాశం జిల్లా విషయాలు గురించి కొంతసేపు ముచ్చటిం చుకున్నారు.

## ఆర్కె టెంట్ హౌస్ ను ప్రారంభించి, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపిన పాలపర్తి రమణయ్య





ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్):రాచూరి కవిత కుటుంబ సభ్యులు నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్కె టెంట్ హౌస్ ను ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపిన పామూరు పట్టణ టిడిపి సీనియర్ నాయకులు, నీటి సంఘం అధ్యక్షులు పాలపర్తి రమణయ్య. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుభ కార్యక్రమాలకు ఎప్పటికప్పుడు అధునాతనమైన సౌకర్యాలు కల్పిస్తూ, వ్యాపార అభివృద్ధి చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పాలపర్తిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు పట్టణ ప్రముఖులు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.



## ఆర్కె టెంట్ హౌస్ ను ప్రారంభించి, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపిన మెంటా నరసింహారావు

ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్):రాచూరి కవిత కుటుంబ సభ్యులు నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్కె టెంట్ హౌస్ ను ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపిన పామూరు పట్టణ టిడిపి యువ నాయకులు, ఆర్యవైశ్య ప్రముఖులు మెంటా నరసింహారావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుభ కార్యక్రమాలకు ఎప్పటికప్పుడు అధునాతనమైన సౌకర్యాలు కల్పిస్తూ, వ్యాపార అభివృద్ధి చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మెంటా ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు పట్టణ ప్రముఖులు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## టంగుటూరులో జరిగిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీ - ప్రతిజ్ఞ కార్యక్రమం!




టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టీ (శుభోదయం న్యూస్) :- 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీ – ప్రతిజ్ఞ కార్యక్రమం టంగుటూరు పట్టణంలో శనివారం జరిగింది. ముందుగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణం నుండి విద్యార్థులతో బయలుదేరిన ర్యాలీ స్థానిక పంచాయతీ కార్యాలయం వరకు సాగింది. ఈ క్రమంలో ఓటు యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ గావించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టంగుటూరు మండల రెవెన్యూ అధికారి జి ఆంజనేయులు మాట్లాడుతూ ఓటర్లు ఏ ప్రలోభాలకు లోను కాకుండా స్వేచ్ఛగా స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ క్రమంలో 18 సంవత్సరాల వయస్సు వారందరూ విధిగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు, చదలవాడ చంద్రశేఖర్, బెజవాడ వెంకటేశ్వర్లు, ఉన్న%శీ% వెంకట్రావు, మక్కెన కోటేశ్వరరావు స్థానిక ఎస్సై నాగమల్లేశ్వరరావు వారి సిబ్బంది మరియు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి టీఎస్ తులసి ప్రభ, ఉప ప్రధానోపాధ్యాయులు శ్రీమతి రమాదేవి, పిడి శ్రీమతి అరుణ, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు శ్రీమతి ఎస్.కె షమీం, జే వెంకటేశ్వర్లు, యాకోబు తదితరులు ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు మరియు పట్టణ ప్రాంత ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం సిడబ్ల్యుఎస్



దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలం ,సెంటర్ ఫర్ వరల్డ్ సాలిడారిటీ (సిడబ్ల్యుఎస్) సంస్థ ఆద్వర్యం లో దోర్నాల మండలం లోని శ్రీశైల సదనం నందు మండల స్థాయి కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా మండల వ్యవసాయ అధికారి డి జవహర్ లాల్ నాయక్ గారు, ఆర్ ఓ ఎఫ్ ఆర్ కోఆర్డినేటర్ బి మంతన్న గారు ఐటిడిఏ, ఎస్కె లాలా అహ్మద్ టిఎ ఐటిడిఏ గార్లు పాల్గొని వ్యవసాయంలో ఏకపంట వద్దు పలు పంటల విదానానికి మొగ్గు చూపాలని ఆహార పంటలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయంలో ముందుకు సాగాలని అదేవిధంగా అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం జరిగింది అలాగె మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో ఉన్నటువంటి పండ్ల తోటల పెంపకం, పశువుల షెడ్లు జన్మన్ రేగ మొబైల్ యాప్ గురించి వేతన దారుల హక్కుల గురించి వ్యవసాయ అనుబంధ పనుల గురించి వ్యక్తిగత లబ్ధినిచ్చే పనుల గురించి మాట్లాడటం జరిగింది, ప్రతి ఒక్కగిరిజన రైతు కూడా పొలాలను బీడు భూములుగా ఉంచకుండా ఆహార పంటలు వేసుకొని సాగులోకి తీసుకురావాలని అన్ని రంగాలలో చెంచు గిరిజనులు అభివృద్ధి చెందాలని మంతన్న సారు తెలియచేశారు కార్యక్రమంలో సిడబ్ల్యుఎస్ సంస్థ కమ్యూనిటీ మొబలైజర్ కె బాలరాజు నాగ పుష్పలత, వెలుగు విఒఏ వెంగయ్య, వై చెర్లోపల్లి పంచాయితీ నల్లగుంట్ల పంచాయతీ లోని చెంచు గిరిజనులుపాల్గొన్నారు.

## భ్రమరాంబ డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం



దోర్నాల మండల రిపోర్టర్ – ఆవులయ్య (శుభోదయం న్యూస్ ): ప్రకాశం జిల్లా,పెద్ద దోర్నాల మండలంలోని భ్రమరాంబ మల్లికార్జున డిగ్రీ కళాశాలలో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు....!!కళాశాల చైర్మన్ బట్టు రమణ రెడ్డి మాట్లాడుతూ..ఓటు హక్కు ప్రతి పౌరుడికి ఉన్న అత్యంత విలువైన హక్కు అని అన్నారు. తమ బాధ్యతను గుర్తించి ఎన్నికల్లో ఓటు వేయాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు బెంజిమెన్ , కాశి రామ్ నాయక్, పవన్ కుమార్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఐసిడిఎస్ సిబ్బందికి పలు సూచనలు చేసిన వగ్గంపల్లి సెక్టార్ సూపర్వైజర్ పార్వతి



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): పామూరు మండలం వెస్ట్ కట్టకిందపల్లి అంగన్వాడీ కేంద్రంలో వగ్గంపల్లి సెక్టార్ సమావేశం ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం. వి .ఎస్ .పార్వతి అధ్యక్షతన నిర్వహించబడినది. పార్వతి మాట్లాడుతూ ఈరోజు జాతీయ ఓటర్ల దినోత్సవం అని ఓటు మీ హక్కు, మీ బాధ్యతని, ఓటు శక్తి అనేది ప్రజాస్వామ్యానికి నాంది పలికేదని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటును నమోదు చేయించుకునేలా చూడాలని అంగన్వాడీ కార్యకర్తలు ఆమె విజ్ఞప్తి చేశారు. 0-6 సంవత్సరముల పిల్లలందరికీఆధార్ కార్డులు 100% తీసుకునేలా తల్లిదండ్రులకు చెప్పి ఆధార కేంద్రంలో నమోదు చేయించేలా చూడాలని, బాలల బంగారు బాల్యం కార్యక్రమం కొరకు కృషి చేయాలని అన్నారు. ఉదయం 10 గంటలకు బాల సంజీవిని ,పోషణ ట్రాకర్ యాప్ లో హాజరును పూర్తి చేయాలని, సరుకులు కేంద్రానికి వచ్చిన వెంటనే రసీదులు యాప్ లో నమోదు చేయాలని, ప్రీ స్కూల్ పిల్లలకు పిపి1, పిపి2 ,సిలబస్ ప్రకారము బోధన చేయాలని, త్వరలో అంగన్వాడీ కార్యకర్తలు అందరికీ ఆరు రోజులు ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణ ఉంటుందని చెప్పారు. తదుపరి జనవరి నెల నివేదికలను పూర్తి చేయించి తీసుకోవడమైనది. ఈ కార్యక్రమంలో షేక్ రజియా బేగం, సెక్టార్ అంగన్వాడీ కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## సింగరాయకొండలో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలు



సింగరాయకొండ, మండల రిపోర్టర్ – పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్):- సింగరాయకొండ: జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవం ను సింగరాయకొండ తహశీల్దార్ వారి ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.జీవీర్ హైస్కూల్ నుండి ప్రారంభమైన ఓటరు అవగాహన ర్యాలీ కందుకూరు రోడ్ జంక్షన్ వరకు కొనసాగి, అక్కడ విద్యార్థుల మానవహారం ఏర్పాటు చేశారు. అనంతరం, సింగరాయకొండ తహశీల్దార్ ఓటు హక్కు ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. దేశ ప్రజాస్వామ్యంలో ఓటింగ్ హక్కు ఎంత ప్రధానమైనదో వివరించడంతో పాటు, విద్యార్థులందరి చేత ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖాధికారి-1 కత్తి శ్రీనివాసులు, మండల విద్యా శాఖాధికారి-2 ఆవుల శ్రీనివాసరావు, టీడీపీ మండల అధ్యక్షుడు వేల్పుల సింగయ్య, టీడీపీ నాయకుడు నరాల సుధాకర్, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రతి ఓటు విలువైనదని, ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటరు అవగాహన పెంచేందుకు తహశీల్దార్ కార్యాలయం, విద్యా శాఖ సంయుక్తంగా చేపట్టిన ఈ కార్యక్రమం విద్యార్థులలో విశేష ఆసక్తి రేకెత్తించింది.



## పామూరు మండల ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన చుంచు కొండయ్య




ప్రకాశం జిల్లా బ్యూరో -చంద్ర (శుభోదయం న్యూస్ ): భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు జనవరి 26 ను గణతంత్ర దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుంది. 1950 జనవరి 26న భారత ప్రభుత్వ చట్టానికి బదులు భారత రాజ్యాంగం దేశ పరిపాలనకు మార్చడాన్ని గణతంత్ర దినోత్సవం అంటారని పామూరు మండలం మోపాడు రిజర్వాయర్ సూపర్ ఛైర్మన్ చుంచు కొండయ్య అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా పామూరు మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు.

## పామూరు మండల ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మల్లెబోయిన బాల బ్రహ్మయ్య



ప్రకాశం జిల్లా బ్యూరో -చంద్ర (శుభోదయం న్యూస్): భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు జనవరి 26 ను గణతంత్ర దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుంది. 1950 జనవరి 26న భారత ప్రభుత్వ చట్టానికి బదులు భారత రాజ్యాంగం దేశ పరిపాలనకు మార్చడాన్ని గణతంత్ర దినోత్సవం అంటారని పామూరు మండలం తిరగల దిన్నె టిడిపి సీనియర్ నాయకులు మల్లెబోయిన బాల బ్రహ్మయ్య అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా పామూరు మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు.

## వరికుంటపాడు మండల ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ముల్లంగి



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర శుభోదయం న్యూస్ (వరికుంటపాడు): భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు జనవరి 26 ను గణతంత్ర దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుంది. 1950 జనవరి 26న భారత ప్రభుత్వ చట్టానికి బదులు భారత రాజ్యాంగం దేశ పరిపాలనకు మార్చడాన్ని గణతంత్ర దినోత్సవం అంటారని వరికుంటపాడు మండలం తోటలచెరువు పల్లి వైసీపీ యువ నాయకులు, ఎస్ ఆర్ ఎమ్ అధినేత ముల్లంగి శ్రీనివాసులు అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా వరికుంటపాడు మండల ప్రజలకు, ముఖ్యంగా తోటల చెరువుపల్లి పంచాయతీ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు.

## భారతరత్న బీహార్ మాజీ ముఖ్యమంత్రి జన నాయక్ కర్పూరి ఠాగూర్ 101వ జయంతి కార్యక్రమంలో దళిత జర్నలిస్టుకు ఘన సన్మానం




తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్,(శుభోదయం న్యూస్):హైదరాబాద్ సూర్య లోక్ కాంప్లెక్స్ లో " భారతరత్న " లోక్ నాయక్ కర్పూరి ఠాగూర్ 101 వ జయంతి కార్యక్రమం జాతీయ బీసీ నాయకులు నారగోని అధ్యక్షతన జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో దళిత బహుజనల కోసం నిరంతరం కృషి చేస్తున్న గ్రేటర్ హైదరాబాద్ దళిత జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు దొమ్మాటి శివకుమార్ బీసీ బహుజన సంఘాలు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ యొక్క గౌరవం దక్కిన సందర్భం తన మీద సమాజంలో మరింత బాధ్యత పెంచిందని అన్నారు. నాకు ఈ యొక్క గౌరవాన్ని ఇచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.

## గణ 'తంత్రం' లో తంత్రం అనగా ముందుగా ఆందరికి గణతంత్ర శుభాకంక్షాలు ....




(శుభోదయం న్యూస్ ):గణతంత్ర దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జనవరి 26న జరుపుకుంటారు. ఈ సంవత్సరం (2025), దేశం తన 76వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము. ఈ రోజు 1950లో భారత రాజ్యాంగాన్ని ఆమోదించి, దేశాన్ని గణతంత్ర దేశంగా ప్రకటించింది. మరి అసలు గణ మరియు తంత్రం అనగా ఈ వ్యాసంలో తేలుకుందాము.



గణం అంటే జనం లేదా సమూహం. ఇక్కడ 'దేశ ప్రజలు' అని అర్థం కూడా చెప్పుకోవచ్చు. గణతంత్రంలో గణ అంటే ప్రజల సమూహం, అందువల్ల గణతంత్రం అనగా ప్రజల తంత్రం లేదా ప్రజల పాలన.'తంత్రం' అంటే 'వ్యూహం'. ఇంగ్లీషు లో ఐతే ' స్ట్రాటజీ' అని అర్థం. "గణ తంత్రం" లో "తంత్రం" అనే పదం వివిధ సందర్భాల్లో వివిధ అర్థాలను పంచుతుంది. సాధారణంగా, "తంత్రం" అనే పదం సంస్కృత మూలం కలిగి ఉంది, దీనికి పద్ధతి, సాంకేతికత లేదా యుక్తి అని అర్థాలుంటాయి. "తంత్రం" అర్థాలు:తంత్ర జ్ఞానం: శాస్త్ర సంబంధమైన పద్ధతులు లేదా పరిజ్ఞానం.ఉదాహరణ: కంప్యూటర్ తంత్రం, యంత్ర తంత్రం.సాంకేతికత: ఏదైనా పని సమర్థంగా చేయడానికి అనువైన విధానం లేదా సాంకేతిక పరిజ్ఞానం.ఉదాహరణ: విద్యుత్ తంత్రం, గణన తంత్రం.యుక్తి లేదా వ్యూహం: ఒక పని సాధించడానికి ఉపయోగించే వ్యూహం లేదా చతురత.ఉదాహరణ: రాజకీయ తంత్రం.దేశ ప్రజలను నడిపించేందుకు ఏర్పాటు చేసుకున్న ఒక 'కట్టుబాటు' ల సంపుటి. ఆదే మన దేశ రాజ్యాంగం.(వ్యాసకర్త : డాక్టర్ జిఎన్ ఆర్ ప్రసాద్ మరియు ప్రొఫెసర్ షేక్ అల్తాఫ్ హుస్సేన్ బాషా)



## కొల్లేరు సమస్య శాశ్వత పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది – ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి



నూజివీడు ప్రతినిధి, జనవరి 25, (శుభోదయం న్యూస్): కొల్లేరు సమస్య శాశ్వత పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఏలూరు జిల్లా కైకలూరు ట్రావెల్స్ బంగ్లాలో కొల్లేరు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శనివారం జరిగిన కొల్లేరు ప్రజల ఐక్యత సమావేశానికి ఎంపీ మహేష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కొల్లేరు ప్రాంత ప్రజలు భయపడవద్దని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా ఉంటాయని ఎంపీ మహేష్ కుమార్ భరోసా ఇచ్చారు. కొల్లేరు ప్రజలను అధికారులు ఇబ్బందులకు గురిచే వద్దని ఎంపీ మహేష్ కుమార్ హితవు పలికారు. అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులం కావడం చేత అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలకు లోబడి పనిచేయాల్సి ఉందని ఎంపీ తెలిపారు. యువనేత, మంత్రి లోకేష్ ఇప్పటికే కొల్లేరు ప్రాంత ప్రజల సమస్యలకు సంబంధించి స్పష్టమైన హామీ ఇచ్చిన విషయాన్ని ఎంపీ మహేష్ కుమార్ గుర్తు చేశారు. కొల్లేరు ప్రాంత ప్రజల సమస్యలపై జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలకు అవగాహన ఉందని, పెద్దలందరి సహకారంతో కొల్లేరు ప్రాంత ప్రజలకు న్యాయం జరిగేందుకు తన వంతు సహకారం అందిస్తానని ఎంపీ పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కొల్లేరు ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీలను తమ ప్రభుత్వం నెరవేర్చుతుందని ఎంపీ మహేష్ కుమార్ స్పష్టం చేశారు. టిడిపి జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, చింతమనేని ప్రభాకర్, పత్సమట్ల ధర్మరాజు, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు, జనసేన కన్వీనర్ ఘంటసాల వెంకటలక్ష్మి, తదితరులు మాట్లాడారు. కొల్లేరు ప్రాంత ప్రజలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మన విద్యార్థుల నేటి కర్తవ్యం.




పార్వతీపురం, మన్యం జిల్లా, ప్రతినిధి, బొద్దాన. శ్రీనివాస్. (శుభోదయం న్యూస్): పాలకొండ నియోజకవర్గం కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో అంబేద్కర్ ఫోటోని చేతపట్టి విద్యార్థులు ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు డేవిడ్ సభకు అధ్యక్షత వహిస్తూ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి అఖిల్ మాట్లాడుతూ..... కులం పేరుతో విద్య, ఆస్తి, ప్రాథమిక హక్కులు లేకుండా చేసి, పశువులు కంటే హీనంగా, కట్టు బానిసలుగా దోపిడీ చేసి, దారుణంగా అణచివేయబడ్డ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా సామాజిక తరగతులకు స్వాతంత్ర అనంతరం భారత రాజ్యాంగం అందరికీ విద్యా హక్కు కల్పించింది. ప్రభుత్వ రంగంలో ఉద్యోగ రిజర్వేషన్ కల్పించింది. చట్టం ముందు అందరూ సమానమేనని ప్రాథమిక హక్కులు కల్పించింది. మరల మన రాజ్యాంగ హక్కులపై దాడి జరుగుతోంది. అందుకే రిపబ్లిక్ డే సందర్భంగా మనువాదుల నుండి రాజ్యాంగాన్ని కాపాడుకుందాం. రాష్ట్రం హక్కు కేంద్రం లాగేసింది ప్రాథమిక విద్యను కూడా కేంద్రం తన చేతుల్లోకి తీసుకుంది. ప్రాథమిక విద్యను ముక్కలు చేసేసింది. వచ్చే విద్యా సంవత్సరం నుండి వేల ప్రాథమిక పాఠశాలలు, మాధ్యమిక పాఠశాలలు మూసేయడానికి చంద్రబాబు ప్రభుత్వం సిద్ధమయ్యింది. బిజెపి కేంద్ర ప్రభుత్వ నేషనల్ విద్యా విధానంలో భాగమే ఈ కుట్ర కూడా. రాష్ట్రాలతో నిమిత్తం లేకుండా కేంద్రం ఏకపక్షంగా చేసిన నిర్ణయాలను రాష్ట్రం అమలు చేయడమే ఈ మార్పుల సారాంశం. ఇది పచ్చి రాజ్యాంగ వ్యతిరేక చర్య. రాష్ట్రం హక్కును కేంద్రం లాగేసినా ప్రతిఘటించకపోగా అమలు చేయడం చంద్రబాబు బీజేపీతో కలిసి రాష్ట్రానికి ద్రోహం చేయడమే. పవన్ కూడా భాగమే.పేదలకు ఉచిత నాణ్యమైన విద్య హులక్కే ప్రభుత్వ స్కూల్స్ మూసేసి, ప్రాథమిక, ఉన్నత విద్య ప్రైవేటుపరం చేయడంతో ప్రభుత్వం అందరికీ ఉచిత విద్య చెప్పాలనే రాజ్యాంగ ఆదేశాన్ని నిరాకరించడమే. డబ్బున్న వారు ప్రైవేటు చదువులు చదువుకుంటారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఆర్థికంగా వెనకబడిన వారికి అందుబాటులో స్కూల్స్, కాలేజీలు ఉండవు. ఉన్న వాటిలో టీచర్లు, లెక్చరర్లు, ప్రొఫెసర్లు ఉండరు. మౌలిక సదుపాయాలు కూడా ఉండవు. మనువాదులు వేల సంవత్సరాలు దళితులు, గిరిజనులు, బీసీలు, మహిళలకు చదువు లేకుండా చేసారు. మరల కేంద్రంలో బీజేపీ రూపంలో గద్దెనెక్కిన మనువాదులు మరల గతంలోకి తీసుకెళ్తున్నారు. వాళ్ళతో టిడిపి, జనసేనా జతకలిశాయి. మనమే ప్రభుత్వ విద్యారంగాన్ని, రాష్ట్రం హక్కులు, లౌకిక ప్రజాతంత్ర రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి. అందులో భాగంగా రిపబ్లిక్ డే సందర్భంగా జిల్లా అంతటా ప్రదర్శనలు జరిపి భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేద్దాం. విద్యార్థిని విద్యార్థులంతా కార్యక్రమం లో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు రమణారావు, రాము ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు మంజు, దిలీప్ ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సంజీవ్, గౌతమ్, అరుణ్, కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ ఆకు రోజూ పిడికెడు తింటే చాలు.. అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు..! తెలిస్తే..



మన చుట్టూ ఉండే పరిసరాల్లో ఎన్నో ఔషధ గుణాలతో కూడిన మొక్కలు, చెట్లు అనేకం ఉన్నాయి. అయితే వాటి ఆరోగ్య ప్రయోజనాలు మాత్రం చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. అలాంటి ఔషధ గుణాలు కలిగిన మొక్కలలో మునగ చెట్టు ఒకటి. మునగ కాయలతో పాటు మునగ ఆకులు కూడా ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలు కలిగి ఉందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వీటిలో ఉన్న యాంటీ



ఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ 300 రకాల రోగాలను నయం చేసే అవకాశం ఉందని చెబుతున్నారు. మునగాకులో ఫైబర్, ప్రొటిన్లు సమృద్ధిగా లభిస్తాయి. మునగాకులలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడి, వాపులను తగ్గిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఇది గుండె జబ్బులను నిరోధించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. మునగాకులలో ఫైబర్, ప్రొటీన్లు సమృద్ధిగా ఉండటంతో జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తాయి. అయితే వీటిని పొడిలా తయారు చేసి, పచ్చడి, పప్పు లేదా సాంబార్, రసం వంటివి చేసుకుని తినవచ్చు. మునగాకులను తినడం వల్ల రక్తంలో షుగర్ స్థాయిలు తగ్గిపోతాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఇవి ఒక వరం లాంటి ఆహారంగా మారతాయి. రోజువారీ ఆహారంలో మునగాకులు ఎంతో మేలు చేస్తాయి. మునగాకులను తినడం వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయి. మునగాకులలో ఉండే సమ్మేళనాలు శరీరంలో వాపులు, నొప్పులను తగ్గిస్తాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్‌తో బాధపడేవారికి ఇది ఎంతో మేలు చేస్తుంది. 100 గ్రాముల మునగాకుల్లో విటమిన్ సి - 18 మిల్లీగ్రాములు, విటమిన్ ఎ - 9100, క్యాల్షియం - 130 మిల్లీగ్రాములు, ప్రోటీన్ 4 గ్రాములు ఉంటాయి. మునగాకులలో విటమిన్ సి, విటమిన్ ఎ కొల్లాజెన్ ఉత్పత్తి చేయడానికి సాయపడతాయి. ఈ కారణంగా చర్మం కాంతివంతంగా కనిపిస్తుంది. ముఖంపై ముడతలు తగ్గి యవ్వనంగా ఉండేలా చేస్తుంది. ఇవి శరీర శక్తి స్థాయిలను పెంచి, అలసట, నీరసం నుంచి ఉపశమనం ఇస్తాయి. ఉదయం మునగాకులు తింటే రోజంతా చురుకుగా ఉండేలా చేస్తాయి.

# రక్తంలో ప్లేట్ లెట్లను పెంచే సహజమైన ఫుడ్ ఇదే!

### డెంగ్యూ వంటి విష జ్వరాలు, పోషకాహార లేమితో రక్తంలో తగ్గిపోయే ప్లేట్ లెట్లు
### గాయాలు మానడానికి, రక్తం గడ్డకట్టడానికి ప్లేట్ లెట్లు తప్పనిసరి
### వాటి సంఖ్యను సహజంగానే పెంచేందుకు కొన్ని రకాల ఆహారం తోడ్పడుతుందని చెబుతున్న నిపుణులు

ఇటీవలి కాలంలో డెంగ్యూ వంటి విష జ్వరాలు పంజా విసురుతున్నాయి. దానితో రక్తంలో ప్లేట్ లెట్ల సంఖ్య తగ్గిపోయి ఆరోగ్యంపై ప్రభావం పడుతోంది. పోషకాహార లేమి కూడా ఈ సమస్యను మరింతగా పెంచుతోంది. శరీరంలో గాయాలు మానడానికి, రక్తం గడ్డకట్టడానికి ప్లేట్ లెట్లు తప్పనిసరి. తగిన సంఖ్యలో ప్లేట్ లెట్లు లేకుంటే... ప్రాణాలకే ప్రమాదం కూడా.



అలాంటి ప్లేట్ లెట్ల సంఖ్యను సహజంగానే పెంచేందుకు కొన్ని రకాల ఆహారం తోడ్పడుతుందని నిపుణులు చెబుతున్నారు. రోజువారీ ఆహారంలో వాటిని చేర్చుకుంటే మంచి ప్రయోజనం ఉంటుందని వివరిస్తున్నారు.

బొప్పాయి పళ్లు, ఆకులు...

గతంలో డెంగ్యూ వ్యాధి తీవ్ర స్థాయిలో పంజా విసిరినప్పుడు... బొప్పాయి ఆకులు, బొప్పాయి పళ్లతో ఉన్న ప్రయోజనంపై వార్తలు వెలువడ్డాయి. చాలా మందిలో ఇవి మంచి ఫలితాన్ని కూడా ఇచ్చాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. బొప్పాయిలో



అధికంగా ఉండే విటమిన్ సి, కొన్ని రకాల ఎంజైమ్ లు రక్తంలో ప్లేట్ లెట్ల సంఖ్య పెరగడానికి తోడ్పడతాయని వివరిస్తున్నారు.

దానిమ్మ పళ్లు...

ఒక రకంగా చెప్పాలంటే దానిమ్మ పండు వరప్రదాయిని అని నిపుణులు చెబుతున్నారు. ఇందులో అధిక స్థాయిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజ లవణాలు శరీరంలో వ్యాధి నిరోధక శక్తి (ఇమ్యూనిటీ)ని బలోపేతం చేస్తాయని వివరిస్తున్నారు. ముఖ్యంగా రక్తంలో ప్లేట్ లెట్ల సంఖ్య పెరగడానికి తోడ్పడతాయని పేర్కొంటున్నారు.



ఆకుకూరలు, ఆకుపచ్చని కూరగాయలు...

పాలకూర, కేల్, బ్రాకొలి వంటి ఆకుకూరలు, కూరగాయల్లో విటమిన్ కె ఎక్కువగా ఉంటుందని... మన శరీరంలో రక్తం గడ్డకట్టేందుకు ఇది కీలకమైనదని నిపుణులు చెబుతున్నారు. వీటిని ఏదో ఒక రకంగా తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే మంచి ప్రయోజనం ఉంటుందని వివరిస్తున్నారు.

గోధుమ గడ్డి...

గోధుమ గడ్డి జ్యూస్ ను తరచూ తీసుకుంటుంటే... శరీరంలో హీమోగ్లోబిన్ వృద్ధి చెందుతుందని, ప్లేట్ లెట్ల సంఖ్య పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

నువ్వుల నూనె...

మన శరీరానికి అత్యంత అవసరమైన ఫ్యాటీ యాసిడ్లు, పోషకాలు నువ్వులలో ఉంటాయని... అవి రక్తంలో ప్లేట్ లెట్ల సంఖ్య పెరిగేందుకు దోహదం చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. నువ్వుల నూనెతో వంట చేసుకున్నా... రోజూ ఒక స్పూన్ నేరుగా తీసుకున్నా మంచి ప్రయోజనం ఉంటుందని వివరిస్తున్నారు.

గుమ్మడి పండు...



గుమ్మడి పండ్లలో అధికంగా ఉండే విటమిన్ ఏ, కొన్ని ఎంజైములు మన శరీరంలో ప్లేట్ లెట్ల ఉత్పత్తికి తోడ్పడతాయని నిపుణులు చెబుతున్నారు. అదే సమయంలో ఇమ్యూనిటీని పెంచుతాయని... డెంగ్యూ వంటి వ్యాధులను ఎదుర్కోవడంలో తోడ్పడతాయని వివరిస్తున్నారు.

బీట్ రూట్...

దీనిలో ఐరన్, ఫోలేట్ అధికంగా ఉంటాయని... ఇవి ఎర్ర రక్తకణాలు, ప్లేట్ లెట్ల ఉత్పత్తికి తోడ్పడతాయని నిపుణులు చెబుతున్నారు. జ్యూస్ గా గానీ, సలాడ్ల రూపంలో గానీ బీట్ రూట్ తీసుకుంటే మంచిదని సూచిస్తున్నారు.

క్యారెట్లు...

వీటిలో అధికంగా ఉండే విటమిన్ ఏ, బీటా కెరోటిన్ వంటివి ప్లేట్ లెట్ల ఉత్పత్తికి, ఇమ్యూనిటీ పెరుగుదలకు తోడ్పడతాయని నిపుణులు చెబుతున్నారు. వీటిని కూరల్లో భాగంగా, పచ్చిగా, జ్యూస్ గా... ఇలా ఎలా తీసుకున్నా ప్రయోజనం ఉంటుందని వివరిస్తున్నారు.

సిట్రస్ పళ్లు...

నారింజ, నిమ్మ వంటి సిట్రస్ జాతి పళ్లలో విటమిన్ సి ఎక్కువని... ఇది ఇమ్యూనిటీకి, ప్లేట్ లెట్ల సంఖ్య పెరగడానికి దోహదం చేస్తుందని నిపుణులు వివరిస్తున్నారు.

# లివర్ ను సహజంగా క్లీన్ చేసే ఆహారం ఇదే!

### మారిన జీవన శైలితో కాలేయంపై పెరుగుతున్న ఒత్తిడి
### దాని పనితీరు దెబ్బతింటే ఎన్నో ఆరోగ్య సమస్యలు
### కొన్ని రకాల ఆహారంతో లివర్ పునరుత్తేజం చెందుతుందంటున్న ఆరోగ్య నిపుణులు



మన శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవాల్లో కాలేయం (లివర్) ఒకటి. రక్తంలోని విష పదార్థాలు, వ్యర్థాలను తొలగించడంతోపాటు... మనం తినే ఆహారం సరిగా జీర్ణం కావడానికి కాలేయమే కీలకం. కానీ మన ఆహార అలవాట్లలో మార్పులు, ఆల్కహాల్ వినియోగం, జీవన శైలిలో మార్పుల వల్ల కాలేయంపై ఒత్తిడి పెరుగుతోంది. ఫ్యాటీ లివర్ వంటి సమస్యలు వస్తున్నాయి. అయితే కాలేయానికి తనంతట తాను మరమ్మతు చేసుకునే శక్తి ఉంటుందని... ఇందుకోసం కొన్ని రకాల ఆహార పదార్థాలు తోడ్పడుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఆ ఆహారాన్ని మన రోజువారీ డైట్ లో చేర్చుకుంటే మంచి ఫలితం ఉంటుందని వివరిస్తున్నారు. ఆరోగ్య నిపుణులు చెబుతున్న ఆ ఆహార పదార్థాలు ఏవంటే...

వెల్లుల్లి...

దీనిలో సల్ఫర్ ఆధారిత రసాయన సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. శరీరంలోని విష పదార్థాలను బయటికి పంపేందుకు కాలేయం ఉత్పత్తి చేసే ఎంజైముల తయారీలో ఆ రసాయన సమ్మేళనాలు తోడ్పడుతాయి. ఇక వెల్లుల్లిలోని అల్లిసిన్, సెలీనియం రెండూ కూడా కాలేయాన్ని రక్షిస్తాయని నిపుణులు చెబుతున్నారు.

బీట్ రూట్...

వీటిలోని బెటాలైన్స్ గా పిలిచే రసాయన సమ్మేళనాలు కాలేయం ఇన్ ఫ్లమేషన్ ను తగ్గిస్తాయని... విష పదార్థాలను బయటికి పంపడంలో తోడుగా నిలుస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. తరచూ బీట్ రూట్ రసం తీసుకోవడం వల్ల కాలేయం పనితీరు మెరుగుపడుతుందని వివరిస్తున్నారు.



గ్రీన్ టీ...

గ్రీన్ టీలో కెటచిన్స్ గా పిలిచే రసాయన సమ్మేళనాలు, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. అవి కాలేయం పనితీరును మెరుగుపర్చి, వ్యాధులు రాకుండా చూస్తాయి. తరచూ గ్రీన్ టీ తీసుకుంటే... లివర్ ఎంజైమ్ ను నియంత్రించి ఆరోగ్యాన్ని ఇస్తుంది.

ఆకుకూరలు, కూరగాయలు...

ముదురు ఆకుపచ్చ రంగులో ఉండే ఆకుకూరలు, కూరగాయల్లో అధికంగా ఉండే క్లోరోఫిల్... లివర్ పనితీరును మెరుగుపరుస్తుంది. రక్తంలోని భార ఖనిజాలు, రసాయనాలు, పురుగు మందుల అవశేషాలను తొలగించడంలో లివర్ కు సాయపడుతుంది.

ఆలివ్ ఆయిల్...

ఆలివ్ ఆయిల్ లో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వు పదార్థాలు... శరీరంలో కొన్నిరకాల విష పదార్థాలను శోషించుకుంటాయి. తద్వారా కాలేయంపై ఒత్తిడిని తగ్గిస్తాయి. ముఖ్యంగా ఎక్స్ ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్ ఉపయోగించడం వల్ల లాభం ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

వాల్ నట్స్..

వీటిలో అర్జినైన్ అనే అమైనో ఆమ్లం అధికంగా ఉంటుంది. అది శరీరంలో ఉత్పన్నమయ్యే అమ్మోనియాను తొలగించడంలో కాలేయానికి సాయపడుతుంది. ఇక వాల్ నట్స్ లోని ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, గ్లుటాథియాన్ వంటివి కాలేయం పనితీరును మెరుగుపర్చి వ్యాధులు రాకుండా చూస్తాయి. ఇక పసుపులోని కర్క్యుమిన్ అద్భుతమైన యాంటీ ఆక్సిడెంట్ గా పనిచేస్తూ.. కాలేయం దెబ్బతినకుండా కాపాడుతుంది. నారింజ, నిమ్మ వంటి సిట్రస్ పండ్లలో అధికంగా ఉండే 'విటమిన్ సీ' తోనూ శరీరంలో విష పదార్థాలు తొలగిపోయి... కాలేయం ఆరోగ్యానికి తోడ్పడుతుంది. యాపిల్స్ లో ఉండే పెక్టిన్ అనే ఫైబర్ శరీరంలో విష పదార్థాలను తొలగించి, కాలేయానికి తోడ్పడుతుంది.

## రోజూ పొద్దున్నే నెయ్యిని ఇలా తీసుకుంటే ఊహించని లాభాలు.. వెంటనే అలవాటు చేసుకోండి..



నెయ్యిలోని ఔషధ గుణాలు శరీరానికి చాలా మేలు చేస్తాయి. మన ఆరోగ్యానికి అవసరమైన విటమిన్ ఎ, విటమిన్ ఇ, విటమిన్ కె వంటి ప్రోటీన్స్, కొవ్వుని కరిగించే విటమిన్స్ పుష్కలంగా ఉన్నాయి. నెయ్యి వల్ల శరీరానికి ఎన్నో లాభాలు ఉన్నాయి. అయితే, నెయ్యి కలిపిన నీళ్లను రోజూ ఉదయం తీసుకోవడం వల్ల జీర్ణశక్తి మెరుగు పడటమే కాకుండా కడుపుబ్బరం, గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలు దూరం అవుతాయి. మరిన్ని లాభాలు ఇక్కడ తెలుసుకుందాం.. ఉదయం ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీటిలో 2 టేబుల్ స్పూన్ల నెయ్యి కలిపి తాగడం వల్ల శరీరంలోని రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంతోపాటు అనేక రకాల ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. గోరువెచ్చని నీటిలో నెయ్యి కలిపి తాగడం వల్ల శరీరంలోని టాక్సిన్స్



తొలగిపోతాయి. ఎముకలు ధృడంగా తయారవుతాయి. నెయ్యిలో బ్యూటిరిక్ ఆమ్లము ఉంటుంది. దీని కారణంగా రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అందుకే రోజు ఉదయం నెయ్యి కలిపిన నీళ్లను తీసుకోవడం మంచిది. మెరిసే చర్మం కావాలని ప్రతీ ఒక్కరికి ఉంటుంది. చర్మం పొడిబారకుండా ఎల్లప్పుడూ తేమగా ఉండాలంటే నెయ్యి కలిపిన నీళ్లను తీసుకోవాలి. దీనివల్ల శరీరంలోని చెడు పదార్థాలు బయటకు పోయి చర్మానికి కావలసిన మెరుపు వస్తుంది. నెయ్యిని తీసుకుంటే ఎముకల బలం పెరుగుతుంది. దృష్టి సమస్యలు దూరమవుతాయి. ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుంది. జీవక్రియ ప్రక్రియ పెరుగుతుంది. నెయ్యిలో బ్యూట్రిక్ యాసిడ్ కూడా ఉంటుంది. ఇది శరీరంలో మంటను తగ్గిస్తుంది. ఇది జీర్ణ వ్యవస్థని ఆరోగ్యంగా ఉంచుతుంది. ప్రేగు వాపుని తగ్గిస్తుంది. ఎముకల కీళ్ళకు బలాన్ని అందించడంలో నెయ్యి బాగా సాయపడుతుంది. గోరువెచ్చని నీటిలో నెయ్యి కలుపుకుని తాగడం వల్ల ఎముకలు ధృఢంగా ఉండి అనవసర నొప్పులు తగ్గిపోతాయి.

## వెయిట్ లాస్ చేసే హెల్దీ బ్రేక్ ఫాస్ట్.. టేస్ట్ అదుర్స్ అంతే!



ప్రస్తుత కాలంలో ఎంతో మంది ఇబ్బంది పడే సమస్యల్లో అధిక బరువు, ఊబకాయం కూడా ఒకటి. వీటి కారణంగా ఇతర అనారోగ్య సమస్యలు కూడా వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. బరువును తగ్గించుకునేందుకు డైట్ కూడా మెయిన్ టైన్ చేస్తూ ఉండాలి. రోజూ తినే వాటిని తినీ తినీ బోర్ కొడుతుంది. టేస్టీగా, వెరైటీగా తినాలని మనసు చెబుతూ ఉంటుంది. అలాంటి వారు ఈ హెల్దీ బ్రేక్ ఫాస్ట్ ఖచ్చితంగా ట్రై చేయవచ్చు. ఇది రుచిగా ఉండటమే కాకుండా.. కొద్దిగా తిన్నా కడుపును నిండుగా ఉంచుతుంది. కాబట్టి ఎక్కువగా కూడా తీసుకోలేరు. ఆరోగ్యానికి మంచి చేసే పదార్థాలే ఎక్కువ. అది కూడా చియా సీడ్స్‌తో.. ఇవి హెల్త్‌కి చేసే మేలు అంతా ఇంతా కాదు. ఇది చాలా సింపుల్‌గా కూడా అయిపోతుంది. పెద్దగా హైరానా పడాల్సిన పని లేదు. మరి చియా సీడ్స్‌తో హెల్దీ బ్రేక్ ఫాస్ట్ ఎలా తయారు చేస్తారు? ఇందుకు కావాల్సిన పదార్థాలు ఏంటో ఇప్పుడు చూద్దాం.

చియాసీడ్స్‌తో హెల్దీ బ్రేక్ ఫాస్ట్: చియా సీడ్స్, బాదం పాలు లేదా పాటు, కొద్దిగా వెన్నిలా క్రీమ్, తేనె, బనానా లేదా స్ట్రాబెర్రీలు, యాపిల్, దానిమ్మ ఇలా ఏదైనా తీసుకోవచ్చు.

చియాసీడ్స్‌తో హెల్దీ బ్రేక్ ఫాస్ట్: ముందుగా చియా సీడ్స్‌ని ఓ పది నిమిషాల పాటు నీటిలో నానబెట్టాలి. ఇప్పుడు వీటిని ఒక గాజు గ్లాస్ లేదా గాజు గిన్నెలోకి తీసుకోవాలి. ఇందులో బాదం మిల్క్ లేదంటే సాధారణ కాచిన పాలను అయినా తీసనుకోవచ్చు. ఆ తర్వాత ఫ్లేవర్ కోసం వెన్నిలా క్రీమ్ యాడ్ చేస్తారు. ఇందులో మీకు నచ్చిన ఫ్లేవర్ యాడ్ చేసుకోవచ్చు. అలాగే తేనె కూడా ఒక స్పూన్ కలపాలి. ఇది కూడా ఆప్షనల్. కావాలంటే వేసుకోవచ్చు. ఇప్పుడు ఇవన్నీ బాగా మిక్స్ చేసుకోవాలి. ఉదయాన్నే చేసుకుంటే ఓ అరగంట పాటు ఫ్రిజ్‌లో ఉంచండి. రాత్రి పూట రెడీ చేసుకుంటే.. ఉదయాన్నే తినేయవచ్చు. ఇక మీరు తినే ముందు బనానా లేదా స్ట్రాబెర్రీలు, యాపిల్, దానిమ్మ ఇలా ఏదైనా మీకు నచ్చి పండ్ల ముక్కలను కట్ చేసి వేసుకోవచ్చు. మీకు కావాలంటే నానబెట్టిన డ్రై నట్స్ పై నుంచి వేసి గార్నిష్ చేసుకోవచ్చు. అంతే ఎంతో రుచిగా ఉండే హెల్దీ బ్రేక్ ఫాస్ట్ సిద్ధం. దీన్ని మీరు డిన్నర్ లేదా స్నాక్‌లా కూడా తీసుకోవచ్చు. మంచి పోషకాలు అన్నీ శరీరానికి అందుతాయి.

# రోజూ పొద్దునే కాసిన్ని తులసి ఆకులు తింటే ఏమవుతుందో తెలుసా?

### మనం ఎంతో పవిత్రంగా భావించే మొక్క తులసి
### అందులో ఎన్నో రకాల ఔషధ గుణాలు ఉన్నాయని చెబుతున్న నిపుణులు
### నేరుగా నమిలిగానీ, టీ రూపంలోగానీ తీసుకుంటే మేలని సూచనలు

భారత సమాజంలో తులసి మొక్కలకు ఎంతో ప్రాధాన్యముంది. మనం ఎంతో పవిత్రంగా భావించి, ఇళ్ల ముందు పెంచే తులసి మొక్కల్లో ఎన్నో అద్భుత ఔషధ గుణాలు ఉన్నాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. తులసిలో ఉండే పదార్థాలు మనకు మంచి ఆరోగ్యాన్ని ఇవ్వడంతోపాటు వ్యాధులను దూరం పెడతాయని స్పష్టం చేస్తున్నారు. తులసి ఆకులను నేరుగా నమిలి తినడంగానీ, ఎండబెట్టి పొడి చేసి టీ రూపంలో తీసుకోవడంగానీ చేయవచ్చని చెబుతున్నారు. రోజూ పొద్దున్నే కొన్ని తులసి ఆకులు తీసుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని వివరిస్తున్నారు.

### రోగ నిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది

రోజూ పొద్దున్నే కొన్ని తులసి ఆకులను తీసుకోవడం వల్ల అందులోని యాంటీ ఆక్సిడెంట్లు, ఎసెన్షియల్ ఆయిల్స్ శరీరానికి అందుతాయి. అవి శరీరంలో రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. బ్యాక్టీరియా, వైరస్ లతో పోరాడే శక్తిని ఇస్తాయి.

### కాలేయాన్ని శుభ్రపరుస్తుంది

తులసిలో ఉండే కొన్ని రసాయన పదార్థాలు శరీరం నుంచి విష పదార్థాలు, వ్యర్థాలు బయటికి వెళ్లిపోయేందుకు తోడ్పడుతాయి. ముఖ్యంగా కాలేయాన్ని శుభ్రం చేస్తాయి. రోజూ పరగడపున తులసి



ఆకులు తీసుకుంటే.. కాలేయం పనితీరు అద్భుతంగా మెరుగుపడుతుంది.

### ఒత్తిడి, యాంగ్జైటీని తగ్గిస్తుంది..

తులసిలోని 'అడాప్టోజెనిక్ కాంపౌండ్స్'గా పిలిచే రసాయన సమ్మేళనాలు ఉంటాయి. అవి శరీరంలో ఒత్తిడిని తగ్గించి, యాంగ్జైటీని దూరం చేస్తాయి. పొద్దున్నే తులసిని తీసుకోవడం వల్ల మనలో మానసిక ఒత్తిడికి కారణమయ్యే కార్టిసాల్ హార్మోన్ ఉత్పత్తి తగ్గిపోతుంది. ప్రశాంతంగా ఉన్న భావన వస్తుంది.

### జీర్ణ వ్యవస్థకు ఎంతో మేలు

తులసి మన శరీరంలో జీర్ణక్రియకు తోడ్పడే ఎంజైముల విడుదలను ప్రేరేపిస్తుంది. దీనిద్వారా ఆహారం బాగా జీర్ణమై, పోషకాలు శరీరానికి అందుతాయి. గ్యాస్, ఎసిడిటీ వంటి సమస్యలు తగ్గుతాయి.

### శ్వాస వ్యవస్థను మెరుగుపరుస్తుంది

తులసిలోని యాంటీ ఇన్ ఫ్లమేటరీ లక్షణాలు శ్వాస వ్యవస్థలో సమస్యలను దూరం చేస్తుంది. దగ్గు, ఆస్తమా, సైనస్, జలుబు వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.

### రక్తంలో షుగర్ లెవల్స్ నియంత్రిస్తుంది



రోజూ ఉదయమే తులసి ఆకులను తీసుకోవడం వల్ల శరీరంలో ఇన్సూలిన్ సెన్సిటివిటీ పెరుగుతుంది. దీనితో రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. మధుమేహం ఉన్నవారికి దీనివల్ల మరింత ఎక్కువ ప్రయోజనం ఉంటుంది.

### గుండె ఆరోగ్యానికి ఎంతో మంచిది

శరీరంలో కొలెస్ట్రాల్, షుగర్ స్థాయిలను నియంత్రించడం, రక్తపోటు తగ్గేందుకు తోడ్పడటం ద్వారా తులసి మన గుండె ఆరోగ్యానికి ఎంతో తోడ్పడుతుంది.